విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం 10, ఆగస్టు 2024 — 8 పేజీలు

కబ్జాదారుల నుండి ప్రభుత్వ భూములను కాపాడాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర

విశాలాంధ్ర-బద్వేల్ : కబ్జాదారుల నుండి ప్రభుత్వ భూములను కాపాడి, ఇంటి స్థలాలు లేని పేదలకు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఐ ఆధ్వర్యంలో పట్టణంలోని ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు స్థలాలు ఇవ్వాలని స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భంగా గాలి చంద్ర మాట్లాడుతూ పట్టణంలో గత ఐదారు నెలలుగా ఇల్లు లేని నిరుపేదలు గుడిసెలు నిర్మాణం చేసుకొని కరెంటు లేకపోయినా నీళ్ళు -2లో

కాంట్రాక్ట్ మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

-8లో

విద్యతోనే బంగారు భవిష్యతు

గిరిజన పిల్లలో కలెక్టర్ శ్రీధర్ చామకూరి

విశాలాంధ్ర-రాయచోటి : గిరిజన పిల్లలు విద్యపై శ్రద్ధ పెట్టి మంచి భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. శుక్రవారం ఉదయం రాయచోటి కలెక్టరేట్ ఆవరణ నందు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ ప్రజలపై అవగాహన కల్పించడానికి, వారి హక్కులను పరిరక్షించడానికి ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో గిరిజన విద్యార్థిని విద్యార్థుల కోసం ప్రతి జిల్లాలో ప్రభుత్వం గిరిజన హాస్టల్‌లను ఏర్పాటు చేసిందని, మంచి సౌకర్యాలు అందిస్తోందని, విద్యార్థిని విద్యార్థులు అందరూ చదువు మీద శ్రద్ధ పెట్టాలన్నారు. జిల్లాలో గిరిజన పాఠశాలలలో చదువుకుంటూ పాటలలో మంచి ప్రతి కనబరిచిన కొంతమంది విద్యార్థినులకు మొమెంటోలను జిల్లా కలెక్టర్ అందించారు. ఈ సందర్భంగా జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి తేజస్విని మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసీల సంస్కృతి, వారి సంప్రదాయాన్ని గుర్తించడానికి 1994లో ఐక్యరాజ్యసమితి ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని గుర్తించిందన్నారు. భారతదేశ స్వాతంత్ర సమరంలో బిర్సా ముండా, కొమరం భీం, వంటి గొప్ప నాయకులు స్వాతంత్ర ఉద్యమానికి పునాదులు వేశారన్నారు. అన్నమయ్య జిల్లాలో గిరిజన హాస్టల్లో బాలల కంటే బాలికలు ఎక్కువగా ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని గిరిజన నాయకులు నాగేంద్ర నాయక్, రామ్మూర్తి నాయక్, విశ్వనాథ నాయక్, రత్నమ్మ, తదితరులు ప్రసంగించారు. ఈ వేడుకలలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ సిబ్బంది, గిరిజన నాయకులు, గిరిజన విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

4వ సెమిస్టర్ ఫలితాలలో శ్రీసాయిడిగ్రీ కళాశాల ప్రభంజనం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : యోగివేమన విశ్వవిద్యాలయం శుక్రవారం విడుదల చేసిన 2 మరియు 4 వ సెమిస్టర్ ఫలితాలలో శ్రీసాయి డిగ్రీ కళాశాల ప్రభంజనం సృష్టించింది. 2 వ సెమిస్టర్ బికాం కంప్యూటర్ నందు కోడూరు వేదవతి 10/10 జిపిఎ యూనివర్సిటీ మొదటి ర్యాంకు సాధించింది. అదే గ్రూపులో టి పల్లవి 9.67, కె రోషిణి 9.50,సి వైష్ణవి 9.42 జిపిఎ లతో అత్యధిక మార్కులు సాధించారు. బిజెడ్సీ నందు పి సుబ్బ నరసమ్మ, ఎం ప్రవలిక, ఎస్ సల్మా 9.75 జిపిఎ తో మొదటి స్థానం సాధించారు. బిఎస్సీ కంప్యూటర్స్ నందు ఎన్ రాజేశ్వరి 9.50 జిపిఎ తో టౌన్ ఫస్ట్ సాధించి చరిత్ర సృష్టించారు. ఎన్ శ్రావణి 9.5, ఎం పల్లవి, జె హరిప్రియ, టి పావని జ్యోతి,సి జాహ్నవి,కె తేజశ్రీ, వి సంపూర్ణ 9.25 మార్కులు సాధించారు. 4 వ సెమిస్టర్ బిఎస్సీ గ్రూపు నందు కె హరి, ఈశ్వరి, రెడ్డెమ్మ 9.59 టౌన్ ఫస్ట్ మరియు రబియా, భావన 9.48 ,భాను 9.41 సాధించారు. 9.0 జిపిఎ పైగా 40 మంది అత్యధిక మార్కులు సాధించారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ ముత్యాల పెంచలయ్య, డైరెక్టర్స్ పి శ్రీనివా సులు, ఎస్ఎన్ శ్రీనివాసులు, కంచిరాజు చంగల్ రాజు,యు అనిత, అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థులను అభినందించారు.

మైదుకూరు సీఐని కలిసిన టీడీపీ నేతలు

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మైదుకూరు రూరల్ సీఐ శివ శంకర్ యాదవ్‌ను కలిసి మర్యాదపూర్వకంగా పూలమాలతో సాలవు లతో సత్కరించిన బ్రహ్మంగారిమఠం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఎల్లటూరు సాంబశివరెడ్డి, పూజా శివ యాదవ్, తెలుగు యువత అధ్యక్షుడు, సన్నుపూరి శ్రీను మస్తాన్ దుగ్గిరెడ్డి వీరయ్య సిఐని కలిసి పూలమాలలు సాలవంత సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ బ్రహ్మంగారిమఠం మండలం ఎనుకబడిన మండలంగా ఉందని ప్రజలు పోలీసులు వారికి సహకరిస్తారని సమస్యలు గొడవలు రాకుండా చూస్తామని సిఐ కి తెలిపారు. సీఐ మాట్లాడుతూ ప్రజలందరికీ నాయకులకు అభినందనలతో పాటు ప్రజలు అసాంఘిక కార్యక్రమాలకు వంటి చోటు ఇవ్వకుండా ప్రజల కు గొడవలకు దూరంగా ఉండే విధంగా ఉండాలని కోరుకుంటు న్నామని ఈ మైదుకూరు మండలానికి రూరల్ సిఐగా బాధ్యతలు కల్పించిన ప్రభుత్వానికి జిల్లా ఎస్పీకి మైదుకూరు డిఎస్పి అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియ జేస్తూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

.. ప్రభుత్వ భూములను కాపాడాలి

(మొదటి పేజీ తరువాయి) లేకపోయినా చిమ్మ చీకటిలో పేదల నివాసం ఉంటుంటే వారిపైన ఎన్నో అధికారులు ఉక్కు పాదం మోపడం సరైనది కాదని బద్వేల్ నియోజకవర్గంలో వందలాది ఎకరాలు కబ్జాదారులు ఆక్రమించి కంచెలు వేసుకుని కోట్లాది రూపాయలు అమ్ముకుని సొమ్ము చేసుకుంటా ఉంటే రెవెన్యూ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు.కబ్జా దారులను వదిలిపెట్టి పేదల గుడిసెలను కూల్చివేస్తాం కాల్చివేస్తాం పీకేస్తాం అంటే మాత్రం కమ్యూనిస్టు పార్టీ చూస్తూ ఊరుకోదని ఎంతటి ప్రాణ త్యాగానికైనా సిద్ధంగా ఉంటామని పేదల పక్షాన నిలబడి పేదల కోసం ఎంతటి ఉద్యమమైన చేస్తామని చెప్పి ఆయన అన్నారు శ్రీ కొత్తపల్లి పొలం వీఆర్వో జగదీశ్వర్ రెడ్డి ప్రభుత్వ భూములను తన అనునాయులకు బంధువులకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటా ఉంటే ఉన్నత అధికారులు పట్టీపట్టినట్టు వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు వీఆర్వో జగదీశ్వర్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ పట్టణ కార్యదర్శి పి. బాలు, జిల్లా సమితి సభ్యులు పడిగె వెంకటరమణ, ఏరియా కార్యవర్గ సభ్యులు పీవీ రమణ, ఇమ్మానియేల్ ,పెంచలయ్య, విజయమ్మ నాయకులు ఖాదర్ బాషా, ఓబులపతి ,మోహన్ రెడ్డి హరికృష్ణ,నరసయ్య ,భాష రామ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజంపేట సబ్ కలెక్టర్‌ను కలిసిన ఏపీయూడబ్ల్యూజే నాయకులు

డిఎల్‌పిఆర్ఓ కార్యాలయం మంజూరు చేయాలని వినతి

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట సబ్ కలెక్టర్ వైకోమ్ నైదియాదేవిని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కి ముందుగా పుష్పగుచ్చాలని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఏపీయూడ బ్ల్యూజే నాయకులు సబ్ కలెక్టర్‌తో కాసేపు సమావేశమై రాజంపేటలో డివిజనల్ పౌర సంబం ధాల శాఖ కార్యాలయాన్ని మళ్లీ తిరిగి పునః ప్రారం భించేందుకు చర్యలు చేపట్టాలని వినతి పత్రాన్ని అంద జేశారు. గతంలో రాజంపేటలో డివిజ నల్ పౌర సంబంధాల కార్యాలయం ఉండేదని అయి తే జిల్లా విభజనలో భాగంగా ఆ కార్యాలయాన్ని రాయచోటికి తరలించారని వినతిపత్రంలో పేర్కొన్నా రు. దీంతో రాజంపేట ప్రాంతంలో జరిగే ప్రభుత్వ కార్యక్రమాలు, సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగే కార్యక్రమాలతో పాటు మంత్రులు ముఖ్యమంత్రులు సమావేశాలకు సంబంధించిన సమాచారం ముం దస్తుగా రాజంపేట ప్రాంతంలోని మీడియా వారికి సరైన సమాచారం అందడం లేదని పేర్కొన్నారు. సిబ్బంది, అందిస్తూ ఉండే వారు. కావున దయవుంచి గతంలో రాజంపేట లోఉన్నటువంటి డివిజనల్ పౌర సంబంధాల శాఖ కార్యాలయాన్ని తిరిగి రాజంపేటకు తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకొని మీడియాకు ప్రభుత్వ కార్యక్రమాల సమాచారంతోపాటు సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగే సమావేశాల కార్యక్రమాలలో సమాచారాన్ని తెలియజేస్తే బావుం టుందని వినతిపత్రంలో పేర్కొన్నారు. డివిజనల్ పిఆర్ఓ కార్యాలయం మంజూరు చేయలేకపోతే కనీసం జిల్లా పౌర సంబంధాల శాఖ కార్యాల యంలో ఉన్నటువంటి ఒకరిద్దరి ఉద్యోగులను డిప్యూటేషన్ పై రాజంపేటకు బదిలీ చేసి సబ్ కలెక్టర్ కార్యాల యంలో జరిగే కార్యక్రమాలతో పాటు ప్రభుత్వ కార్యక్రమాల సమాచారాన్ని మీడియాకు తెలియజే యాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూ డబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు బచ్చోటి భాస్కర్, కళ్యాణ్, ఓబులేసు, సురేష్, కార్తీక్,గణేష్, హరి, నరసింహ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

యువతకు భరోసా ఇవ్వడమే కాంగ్రెస్ కర్తవ్యం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఇండియన్ యూత్ కాంగ్రెస్ 64వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కడప నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండి సుమంత్ కుమార్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ జెండా ఎగర వేసి కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బండి సుమంత్ కుమార్ మాట్లాడుతూ ప్రజా సేవలో ముందు ఉం టూ, ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వాలను నిలదీస్తూ ముందుకు దూసుక పోతున్న ప్రపంచ అతిపెద్ద యువకుల సంస్థ అయిన ఇండియన్ యూత్ కాంగ్రెస్ 64వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్క యూత్ కాంగ్రెస్ సైనికులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాస్వామ్యం, లౌకికవాదం, స్వేచ్ఛ, నాణ్యత, సమానత్వం వంటి విలువలతో కూడిన బాధ్యతాయుతమైన పౌరులను నాయకులుగా తీర్చి దిద్దాలనే లక్ష్యంతో జాతీయ యువజన కాంగ్రెస్ ఆవిర్భావించిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్ని ప్రైవేట్ పరం చేస్తూ పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తు యువజన వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న మోడీ ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని స్ఫూర్తిగా తీసుకొని పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. పేద, బడుగు బలహీన వర్గాల వైపే కాంగ్రెస్ పార్టీ నిలబడుతుంది అని అటువంటి కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో దేశంలో అధికారంలోకి తీసుకురావడమే యూత్ కాంగ్రెస్ లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఎం విజయ్ కుమార్, నియోజకవర్గ అధ్యక్షులు సూర్య వంశీ, శ్రీ సాయి, శివ ప్రసాద్, మహబూబ్ బాషా,చక్రి, ప్రభు కుమార్, ప్రవీణ్, కడవకల్లుచిన్న తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవోకు ఘనసన్మానం

విశాలాంధ్ర- లింగాల: లింగాల మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీవో తేజోత్స్నకు సన్మానం లభించింది. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆమె అనంతపురం నుంచి లింగాల ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టారు. ఈ క్రమంలో ఆమె తిరిగి అనంతపురం జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సంద ర్భంగా మండల పరిషత్ సిబ్బంది శుక్రవారం తేజోత్స్న ను దుశ్శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రమాదేవి భర్త మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ ఎంపీడీవో తేజోత్స్నఅందించిన సేవలు ప్రశంసనీ యమన్నారు. సమస్యల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపడం అభినందనీయమన్నారు. తేజోత్స్న మాట్లాడు తూ ఎంపీడీవోగా తన విధులు నిర్వహణకు అందిం చిన సహకారం మరువలేనన్నా రు. వారందరికి కృత జ్ఞతలు తెలియజేశారు. అలాగే ప్రతి ఉద్యోగి సమయ పాలన క్రమశిక్షణ అలవరచుకోవాలని ఈ రెండు పాటిస్తే ఉన్నతస్థాయికి చేరుకోవచ్చని తెలిపారు.

వసతి గృహం ప్రారంభం

విశాలాంధ్ర-పులివెందుల:.పులివెందుల పట్టణం లో వాసవి కాలనీ లో పట్టణ నిరాశ్రయుల వసతి గృహాన్ని ప్రారంభించిన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి సోదరుడు మారెడ్డి జోగి రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. పట్టణంలోని నిరాశ్రయులు మరియు దూర ప్రాంతం నుంచి ప్రయాణం చేసి తమ గమ్యాన్ని చేరుకోని వారు ఈ వసతి గృహంలో సేద తీరవచ్చు.అన్నదే వసతి గృహాల ముఖ్య ఉద్దేశమని జోగిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పులివెందుల మున్సిపాలిటీ, టీడీపీనాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

పంట నమోదు తప్పనిసరి

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం : మండల పరిధిలోని సోమిరెడ్డి పల్లె పంచాయతీలో పంట నమోదు మొదలైందని గ్రామ వ్యవసాయ సహాయకుడు సాయికుమార్ తెలిపారు. పంట నమోదు తప్పనిసరిగా పంట వేసిన ప్రతి రైతు చేసుకోవాలని తెలిపారు. పంట నమోదైన రైతు తమ పంటను ప్రభుత్వానికి అమ్ముకోవడానికి వెసులుబాటు ఉంటుందని, పంట నష్టపరిహారం, క్రాప్ ఇన్సూరెన్స్, అన్నదాత సుఖీభవ మొదలైన పథకాలకు అర్హులవుతారని తెలిపారు. అదేవిధంగా ప్రస్తుతం డ్రిప్పు స్ప్రింక్లర్లు సబ్సిడీ ద్వారా రైతులకి అందజేస్తున్నారని తెలిపారు. అవసరమైన రైతులు సంబంధిత పత్రాలు తీసుకొని రైతు సేవా కేంద్రాన్ని సందర్శించవలసిందిగా తెలిపారు.

సర్పంచులు, కార్యదర్శులకు శిక్షణా కార్యక్రమం

విశాలాంధ్ర-రామాపురం: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు రామాపురం మండలంలో గ్రామాల అభివృద్ధి కొరకు సర్పంచులకు పంచాయతీ కార్యదర్శులకు ఈనెల 12,13, 14వ తేదీలలో మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో ప్రభాకర్ తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డు తూ శిక్షణ కార్యక్రమం మూడు రోజుల పాటు గ్రామ పంచాయతీ.విధులు. నిధులు. బాధ్యతలు గ్రామ అభివృద్ధి ప్రణాళికపై నిర్వ హణ ఉంటుందని అన్నారు. కనుక సర్పం చులు. గ్రామ కార్యదర్శులు తప్పక సమా వేశానికి హాజరుకావాలని ఆయన అన్నారు.

బాల త్రిపుర సుందరి దేవి సేవలో భూపేష్ రెడ్డి

విశాలాంధ్ర - జమ్మలమడుగు : శ్రావణ మాసం సందర్భంగా కన్య తీర్థం పుణ్యక్షేత్రంలో బాలా త్రిపుర సుందరీ దేవి అమ్మవారిని శుక్రవారం జమ్మలమడుగు టిడిపి ఇన్చార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బి రామిరెడ్డి దర్శించుకున్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మలమడుగు నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు సమస్యలు తలెత్తకుం డా సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మరియు మహిళా భక్తులు పాల్గొన్నారు.

ఫ్రీహోల్డ్ భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించండి

విశాలాంధ్ర-రామాపురం: అన్నమయ్య జిల్లా కలెక్టర్. జాయింట్ కలెక్టర్. ఆదేశాల మేరకు రామాపురం మండలంలోని ఫ్రీ హోల్డ్ భూములను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నామని ఇన్చార్జి తాసిల్దార్ సిద్దేశ్వర రావు అన్నారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ గతంలో డి పట్టాలు పొంది గత ప్రభుత్వం 2023 డిసెంబరు నుంచి ఇప్పటివరకు ఫ్రీ హోల్డ్ చేసిన భూముకు సంబంధించి క్షేత్రస్థాయిలో పునర్వి చారణ చేసి నివేదిక ఇవ్వాలని ఆయా గ్రామాల వీఆర్వోలకు ఆయన సూచించినట్టు చెప్పారు. మండల వ్యాప్తంగా 4400 ఎకరాలు ఫ్రీ హోల్డ్ భూములను గుర్తించారన్నారు. ఫ్రీ ఓల్డ్ భూముల విచారణ లో భాగంగా కల్లనాయుని చెరువు. రాచపల్లి. చిట్లూరు. నీలకంఠ రావుపేట. గ్రామాలలో శుక్రవారం ఆయన భూములను పరిశీలిం చారు. త్వరగా పునర్విచారణ చేసి త్వరగా నివేదికలు అందించా లని వీఆర్వోలకు సూచించమన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్ఐ రవికుమార్. ఆయా గ్రామాలు విఆర్వోలు. నరసింహులు. వెంకటసుబ్బయ్య. సాగర్. సిబ్బంది పాల్గొన్నారు.

మాల మహానాడు జాతీయ అధ్యక్షుడిగా రామోజీ ఇమ్మానియేలు ఎన్నిక

విశాలాంధ్ర - జమ్మలమడుగు : రాష్ట్ర మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు రామోజీ ఇమ్మానియేల ను జాతీయ అధ్యక్షులుగా ఎన్నుకున్నట్లు కార్యవర్గ సభ్యులు తెలిపారు. అలాగే రాష్ట్ర మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులుగా తాళ్ళపాక వినోద్ కుమార్, రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా పెండ్లికట్ట సాగర్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రామోజీ ఇమ్మానియేల మాట్లాడుతూ రాష్ట్ర మాల మహానాడు ఆశయాల కోసం కృషి చేస్తానన్నారు. దళితులకు ఉన్న చట్టాలపై ప్రజలందరికీ అవగాహన కల్పించి కులవివక్షత రూపుమాపడానికి ప్రయత్నం చేస్తామన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు దళితులు గిరిజనులు అన్ని రంగాలలో అభివృద్ధి చెంద డానికి కృషి చెయ్యాలన్నారు. స్వతంత్రం వచ్చి 77 సంవత్సరాల అవుతున్నప్పటికీ దళితులు సామాజిక వివక్షిత ఎదుర్కొంటున్నామని తెలిపారు. ప్రభుత్వాలు దళితుల సమగ్ర అభివృద్ధి పనిచేయాలన్నారు. జాతీయ అధ్యక్షుడిగా తనను ఎన్నుకున్నందుకు రాష్ట్ర మాల మహానాడు నాయకులకు ,కార్యకర్తలకు, మహిళా నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

5వ రోజుకు చేరిన భాగవత సప్తాహం

విశాలాంధ్ర-లింగాల: లింగాల పంచాయతీ పరిధిలో కోదండరామి స్వామి ఆలయంలో చేపట్టిన భాగవత సప్తాహం శుక్రవారం నాటికి ఐదో రోజు చేరింది. అనంతపురం జిల్లా ఎల్ల నూరు మండలం దంతెల పల్లి భాగవత భక్త సమాజం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 11తేదీన భాగవత సప్తహం ముగియనున్నట్లు వారు తెలిపారు.

పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్‌గా భాగ్యలక్ష్మి

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల కేంద్రానికి సమీపంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల ఎస్ యం సి ఎన్నికలలో భాగంగా గురువారం పాఠశాలల అభివృద్ధి యాజమాన్య కమిటీ ఎన్నికలు నిర్వహించారు చేర్మెన్ గా యల్ భాగ్యలక్ష్మి, వైస్‌చైర్మన్‌గా వారణాసి సునీతను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభ్యులుగా పాఠశాల విద్యార్థినుల తల్లి దండ్రులును నియమించారు, ఎన్నుకు న్న చైర్మన్ వైస్ చైర్మన్ లను పాఠశాల ఎస్ఓ శివశృతి, తెలుగుదేశం పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భగవాన్ సహాయ రెడ్డి,తిరుమలరెడ్డి మంత్రి శివారెడ్డి, ఎల్ వి రమణ,బెల్లాల రమణ, చంద్రమౌళి, సుబ్బరామ రాజు, రామా శ్రీనివాసులు,అజయ్ రెడ్డి, ఎస్సై హుస్సేన్ పాల్గొన్నారు.

ఏడీపై చర్యలు తీసుకోవాలని డీఈకి ఫిర్యాదు

విశాలాంధ్ర-పులివెందుల: విద్యుత్‌శాఖలో ఏడీ శ్రీకాంత్ ఆడిందే ఆట పాడిందే పాటని ఆ అధికారిపై చర్యలు తీసుకోవాలంటూ శుక్రవారం ఆశాఖ డీఈకి శ్రీనివాసులకు టీడీపీ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షుడు మద్దూరు వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ పనిచేస్తున్న ఏడి శ్రీకాంత్ గత ప్రభుత్వంలో కొంతమంది వైస్సార్సీపీ నాయకుల కనుసన్నుల్లో పనిచేశారని, అవినీతికి హద్దు లేకుండా పోయిందన్నారు. ఈయన చెప్పిందే వేదం అని, పెద్ద ఎత్తున అక్రమ సంపాదన సమకూర్చుకున్నారన్నారు. ఏడి శ్రీకాంత్ చెప్పు కోస్తున్న విధంగా ఇప్పుడున్న ఎన్డీఏ కూటమి నాయకులకు ఎటువంటి సంబంధం లేదని, ఈయన కొంత మంది అధికారుల దగ్గర అధికార పార్టీ నాయకులు బాగా తెలుసునని ఎంత అవినీతైనా చెయ్యెయ్యగలనని చెబుతున్నట్లు తాము విన్నామన్నారు. అందుకు మాకు ఎటువంటి సంబంధం లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగి అయ్యి ఉండి ఈ మధ్య కాలంలో ఏడి శ్రీకాంత్ వైస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న దేవిరెడ్డ శివశంకర్ రెడ్డిని చంచల్ గూడ జైలు నందు కలిశారన్నారు. అలాగే వైస్ అవినాష్ రెడ్డి కర్నూల్ లో హాస్పిటల్ నందు ఎంపీ కి మద్దతుగా అక్కడికి వెళ్లి వచ్చారన్నిరు. ఇలా శ్రీకాంత్ గురించి చెప్పుకొంటూ పోతే ఒక రోజు పడుతుందాన్నారు. పులివెందుల నియోజకవర్గం వ్యాప్తంగా అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులపై వెంటనే చర్యలు తీసుకుని ప్రభుత్వ ఖజానాలను దోచుకుంటున్న ఇలాంటి అవినీతి అధికారులను వెంటనే విధులనుంచి తొలగించాలని డిమాండ్ చేశారు

గర్భిణీలకు ఆరోగ్య పరీక్షలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధి లోని చిలమకూరు ప్రాథమిక వైద్యశాలలో (పీహెచ్‌సీ) శుక్రవారం గర్భిణీలకు వైద్యులు సాయి చరిత, గణేష్‌రెడ్డి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. గ్రామానికి చెందిన బోరెడ్డి లక్ష్మీకాంతమ్మ, బాల వెంకటరెడ్డి దంపతులు, నాగేశ్వర్‌రెడ్డి, సుగుణమ్మ దంపతులు భోజనవసతి కల్పించారు.

దాతల సహకారంతో అన్నదానం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : శ్రావణమాసం నేపథ్యంలో గండిక్షేత్రం లో ఆంజనేయ స్వామి సన్నిధిన ప్రతి శనివారం దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు స్థానిక కాశినాయన భక్త బృందం తెలిపింది. ఇందులో భాగంగా నేటి అన్నదాన కార్యక్రమానికి సంబంధించి శుక్రవారం రసంపొడి తయారీ, ఇతరత్రా అవసరమైన వాటిని సిద్దం చేశారు. అన్నదాన నిర్వహణకు దాతలు సహకరించాలని భక్త బృందం వినతి చేసింది.

ఒంటిమిట్ట చెరువుకు నీరు నింపండి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్ట చెరువుకు శ్రీరామ ఎత్తిపోతల పథకం ద్వారా నీరు నింపాలని రాష్ట్ర మాజీ కల్లుగీత కార్మికశాఖ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య టీడీపీ నాయకులు తాహసీల్దార్ రమణమ్మకు విజ్ఞప్తి చేశారు. సుమారు 600 అడుగుల లోతు బోర్లు వేసినా చెరువులో నీరు లేకపోవడంతో బోర్లలో నీరు పడడం లేదన్నారు. బోర్లలో నీరు రాక పంటలు ఎండిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. అరటిపండ్లు దిగు బడి కూడా తగ్గిపోతుందన్నారు. ప్రభుత్వానికి ఒంటి మిట్ట చెరువుకు సోమశిల ప్రాజెక్టు ద్వారా నీరు వది లేలా చర్యలు తీసుకోవాలనివారు తాహసీల్దార్‌ను కోరారు.

రాష్ట్ర అధ్యక్షునితో జంబాపురం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మంగళగిరి లోని తెలుగు దేశం కేంద్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావును శుక్రవారం జమ్మలమడుగుకు చెందిన పార్టీ రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి కలుసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీకి సంబందించిన పలు అంశాలపై రాష్ట్ర అధ్యక్షులుతో చర్చించినట్లు రమణారెడ్డి తెలిపారు.

పౌష్టికాహారం లోపంతోనే దృష్టి లోపం

విశాలాంధ్ర-పులివెందుల: పౌష్టికాహారం లోపం తోనే విద్యార్థులకు దృష్టిలోపం వస్తోందని నేత్రాధికారి సుధా కర్‌రెడ్డి అన్నారు. పులివెందుల పట్టణం లోని రవణప్ప సత్రం ఉన్నత పాఠశాల మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (అంకాలమ్మ పేట), ప్రభుత్వ ఉన్నత పాఠశాల (మెయిన్) లలో శుక్రవారం జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో కంటి చూపు పై అవగాహనా కార్యక్రమం నిర్వహించి విద్యార్థిని విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు అందుకోవాలి అంటే కంటి సమస్యలు రాకుండా తగిన జాగ్రత్త వహించాలని, చదువు పై దృష్టి సరించాలంటే కంటి చూపు ప్రధానమన్నారు. కావున తలనొప్పి, కంటి నుండి నీరు కారడం, చూపు సరిగా కనిపించక పోవడం లాంటి సమస్యలు ఉన్నవాళ్లు ఈ కంటి పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. విద్యార్థులు నిత్యం పౌష్టికాహారం తీసుకొం టూ ఉండటంతోనే దృష్టి లోపాలను అధిగమించవచ్చు అని అలాగే ప్రభుత్వాలు జాతీయ అంధత్వ నివారణ సంస్థ నిర్వహిస్తున్న ఈ కంటి పరీక్షలు ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షలలో దృష్టి లోపం ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి ప్రభుత్వం ఉచితంగా కంటి అద్దాలు అందించబడును. ఈ కార్యక్రమం లో ఆయా పాఠశాల ల ఉపాధ్యాయ బృందం, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, ఏఎన్ఎం సుందరమ్మ, చంద్రకళ, ఆశా కార్యకర్త లు బాల రమిజా, రామాంజులమ్మ, ప్రమీల పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మలమడుగు పట్టణం మరియు మండలం, పెద్దముడియం, మైలవరం, ముద్దనూరు, కొండాపురం మండలాలలో శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నాలుగు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు జమ్మలమడుగు విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.రాజగోపాల్, జమ్మలమడుగు అర్బన్ విద్యుత్ శాఖ ఏ.ఈ డి.రాజాబాబు ఒక ప్రకటనలో తెలిపారు. మరమ్మతులు కారణంగా విద్యుత్ అంతరాయం కలుగుతుందని వ్యాపారస్తులు, రైతులు, పారిశ్రామిక వేత్తలు మరియు ప్రజలు సహకరించాలని వారు కోరారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

విశాలాంధ్ర-రామాపురం: మండల చిట్లూరు పంచాయతి పాలన్న గారి పల్లి వంక వద్ద శుక్రవారం ఎలాంటి పర్మిట్ లేకుండా ట్రాక్టర్ ద్వారా ఇసుకను జాతీయ రహదారిపై తరలిస్తూ ఉండగా ముందస్తు సమాచారంతో రామాపురం ఎస్సై పోలీస్ సిబ్బంది వెళ్లి ట్రాక్టర్ ను సీజ్ చేసినట్లు ఎస్సై వి ఎల్ ప్రసాద్ రెడ్డి తెలిపారు.

ఐటిఐ సీట్లకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లి లోని శ్రీ కందుల ఓబుల్ రెడ్డి చారిటీస్ ఐటిఐ లో 24 -25 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ప్రిన్సిపాల్ ప్రసాద్ రావు అన్నారు. శుక్రవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 10వ తరగతి పాస్ మరియు ఫెయిల్ అయినవిద్యార్థులు వివిధ కోర్సులలో చేరడానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మూడవ విడతలో మిగులు సీట్ల కోసం ఐటిఐ లో ఫిట్టర్, సివిల్, డీజిల్ మెకానిక్, వెల్డర్ ప్లంబర్ కోర్సులు ఉన్నాయాని ఆగస్టు 24వ తేదీ లోపల దంఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు కళాశాలలో ప్రిన్సిపల్ ను సంప్రదించాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల మండలంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఇందుకు ప్రజలు సహకరించాలని విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.కిరణ్‌కుమార్ తెలిపారు. ఉదయం 8 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్‌ను నిలుపుదల చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమయంలో సబ్‌స్టేషన్లలో మరమ్మత్తు పనులు, ఆయా ప్రాంతాల్లోని విద్యుత్ తీగల మధ్య ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు వంటి పనులు చేపట్టనున్నట్లు ఆయన వివరించారు.

గర్భవతులకు ప్రత్యేక వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి నెల 9, 10 తేదీల్లో గర్భవతులకు ప్రత్యేక వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నట్లు డా. హేమశ్వేత తెలిపారు. గైనకాలజిస్టులతో వైద్యపరీక్షలు నిర్వహించి గర్భవతులకు ఉచితంగా మందులు పంపిణీ చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని గర్భిణీ స్త్రీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నేడు అవుకు రిజర్వాయర్ నుండి నీటి విడుదల

హాజరుకానున్న ఆది, భూపేష్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : అవుకు రిజర్వాయర్ నుండి గండికోట ప్రాజెక్టుకు నేడు స్థానిక ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి నీటిని విడుదల చేయనున్నారు. రిజర్వాయర్ నుండి గాలేరు-నగరి సుజల స్రవంతి (జీఎన్ఎస్ఎస్) కాలువ ద్వారా నీరు గండికోట ప్రాజెక్టుకు చేరుతుంది. రాయలసీమ రైతాంగానికి సాగునీరు అందిం చడం ద్వారా పంటలను పరిరక్షించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నిమ్మల రామానాయుడుని ఇటీవల నాయకులు కోరిన నేపథ్యంలో నీటి విడుదల సాధ్య మైందని చెప్పవచ్చు. శనివారం సాయంత్రం 4గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదితో పాటు జమ్మలమడుగు నియోజకవర్గ టీడీపీ బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు పాల్గొననున్నారు.

రామాలయాన్ని దర్శించుకున్న గుంతకల్ రైల్వే డివిజన్ డీఆర్ఎం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఆంధ్ర భద్రాద్రిగా విరాజిల్లుతున్న ఒంటి మిట్ట కోదండ రామాలయాన్ని గురువారం గుంతకల్ రైల్వే డివిజన్ డీఆర్ఎం విజయ్‌కుమార్ సతీసమేతంగా దర్శించుకు న్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. వారికి స్వామి వారి దర్శ నం గావించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ రంగమండపంలో సేదతీరిన వారికి ఆలయ అధికారులు సత్కరించి స్వామి వారి తీర్థప్రసాదాలు అందించారు.

జనసేన ఆఫీస్‌లో జనవాణి కార్యక్రమం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌పై విశ్వాసం, నమ్మకంతో ఓట్లు వేసి గెలిపిం చిన ప్రజలకు అందండలుగా నిలిచేందుకు అమరావతి లో జన వాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జనసేన కడప జిల్లా కో ఆర్డినేటర్ సుంకర శ్రీనివాసుల తో కలిపి రమణ , మాలేశివలు పేర్కొన్నారు. శుక్రవారం ఈ సందర్భంగా కడప జనసేన పార్టీ కార్యాల యంలో వారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ మంగళగిరిలో జన వాణి కార్యక్రమం నిరంతరం జరుగు తుందన్నారు. కడపలో కూడా ఏర్పాటుచేస్తున్నట్లు వారు తెలిపారు. కడపలోని చిన్నచౌక్, లోనిఆమోఘ హీరో హెూండా లోని పార్టీ కార్యాలయంలో ప్రతి మంగళ వారం, గురువారం, శని వారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిరంతరం అందు బాటులో ఉంటుందన్నారు. కడప నగర ప్రజలు ఈ అవకాశాని సాధ్వ నియోగం చేసుకోవాలని కోరారు.

మూలపల్లెలో పారిశుధ్య పనులు

విశాలాంధ్ర- సిద్ధవటం : సిద్ధవటం మండలం మూలపల్లె గ్రామపంచాయతీ, గుండ్ల మూల గ్రామంలో చేతి పంపు బోరు వద్ద ఉన్న అపరిశుభ్రత ప్రాంతాన్ని గ్రామ సర్పంచ్ అధ్యక్షతన పూర్తిగా తొలగించామని పంచాయతీ సెక్రెటరీ రెహమాన్ తెలియజేశారు. సీజన్ వ్యాధుల ప్రబలకుండా కట్టి చర్యలు తీసుకున్నామని అన్నారు. ప్రజల పారిశుధ్యాన్ని నిర్దేశించిన స్థలాల్లో వెయ్యాలని గ్రామాన్ని పరిశుభ్రంగా పెట్టుకోవాలని ఏదైనా గ్రామంలో మంచి నీటి సమస్య విద్యుత్ దీపాల సమస్య ఉంటే తెలియజేయాలని గ్రామ ప్రజలకు తెలియజేశారు.

బొప్పాయి రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి

కలెక్టరేట్ ఎదుట రైతు సంఘం ధర్నా

విశాలాంధ్ర-రాయచోటి : అన్నమయ్య జిల్లా పరిధిలో నాసిరకం బొప్పాయి నారుతో పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రెండు లక్షలు రూపాయలు నష్టపరిహారం అందజేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి జమాలయ్య రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రంగారెడ్డిలు డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టరేట్ ఎదుట రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు కలకడ, కలికిరి, సదుం, పెద్దమండెం మండలాలలో నర్సరీ యజమానులు నాసిరకం బొప్పాయి నారు సరఫరా చేయడం వల్ల బొప్పాయి సాగు చేసిన రైతులు పూర్తిగా నష్టపోయారని, కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకొని నర్సరీజమానుల పైన కేసు నమోదు చేసి ఎకరాకు రెండు లక్షల రూపాయలు డిమాండ్ చేశారు. భవిష్యత్తులో రైతులకు ఇబ్బంది వస్తుందా తదితర అంశాలను వారి సీలిం చాల్సిన అధికారులు మామూ ళ్లు తీసుకొని రైతులను నష్టాల ఊబిలోకి కూరుకు పోతున్నారని వారు తెలిపా రు. అనంతరం జిల్లా కలెక్టర్ రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతు సం ఘం నాయకులతో జరిగిన నష్టం అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పరంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని రైతు సంఘం నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘ నాయకులు లక్ష్మీ శేఖర్, బొప్పాయి రైతుల సంఘం జిల్లా కన్వీనర్ కె.రామ కృష్ణ, కో కన్వీనర్ అనిల్ కుమార్,బొప్పాయి రైతుసంఘం నాయకులు మదన్ మోహన్, గంగరాజు, యన్. ఓబుల్ రెడ్డి, యం.నరసింహారెడ్డి, సుధీర్,శ్రీనివాసులు పాల్గొన్నారు.

జిఓ 117 రద్దు చేయాలి

విశాలాంధ్ర-రాయచోటి : రాష్ట్ర ప్రభుత్వం తక్షణం జీఓ నెంబర్ 117 రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు శుక్రవారం అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు నరసింహులు కార్యదర్శి రమణారెడ్డిల ఆధ్వర్యంలో జిల్లా విద్యా శాఖ అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఉపాధ్యాయ పని సర్దుబాటు చేపట్టాలని ప్రభుత్వం భావిస్తుందని, అందులోని సమస్యలను రాష్ట్ర విద్యాశాఖ దృష్టికి తెలియజేయాలని విద్యా శాఖాది కారిని కోరడమైనది. జిల్లా అధ్యక్షులు ఎం. నరసింహులు మాట్లాడుతూ గత ప్రభుత్వం జారిచేసిన జి ఓ నెంబర్ 117 వలన విద్యా వ్యవస్థకు నష్టం జరిగిందని, నూతన ప్రభుత్వం 117 జిఓను రద్దు చేయాలని అపస్ డిమాండ్ చేస్తుందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కె. రమణారెడ్డి మాట్లాడుతూ ఉన్నత పాఠశాల నుండి 3,4,5 తరగతులను ప్రాథమిక పాఠశాల లో కలపాలని, ఉపాధ్యాయ ప్రమోషన్లు వెంటనే చేపట్టాలని, ప్రాథమిక పాఠశాలలో 40 మంది విద్యార్థులు దాటితే 3 వ పోస్ట్ కేటాయించాలని, తర్వాత ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడిని కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు పరశురామ్, ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి మధుమతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగేశ్వరావు, జిల్లా ఉపాధ్యక్షులు రామాంజ నేయరెడ్డి, బాలాజీ, రాజ, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

విశాలాంధ్ర-సంబేపల్లి: మండలంలోని శెట్టిపల్లి గ్రామం తిమ్మక్కగారిపల్లి లో శుక్రవారం రోజు ఘనంగా శ్రీ సీతారామ విగ్రహప్రతిష్ట మహెూత్సవం ఘనంగా నిర్వహిం చారు. తిరుమల తిరు పతి దేవస్థానము శ్రీ వాణీ ట్రస్ట్ సహకారంతో ఆలయ అభివృద్ధికి గతంలో రూ.10 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. ఆమొత్తంతో పాటు గ్రామస్తు లు, దాతల సహకారంతో ఆలయ నిర్మాణాన్ని సుందరంగా నిర్మించారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమములో విశిష్ట అతిథులుగా వేంపల్లి ఎంపీపీ రవికుమార్ రెడ్డి,సుండుపల్లి వైఎస్ఆర్సీపీ మండల ఇంచార్జ్ అజయ్ కుమార్ రెడ్డి, ఎండోమెంట్ ఆఫీసర్ రవితేజ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బుద్ధదేవ్ మృతి వామపక్ష ఉద్యమానికి తీరని లోటు

విశాలాంధ్ర - రాజంపేట: పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్య మంత్రి కామ్రేడ్ బుద్ధదేవ్ భట్టాచార్య మృతి వామపక్ష ఉద్యమానికి తీరని లోటు అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రవికుమార్ పేర్కొన్నారు. శుక్రవారం రాజంపేట పట్టణంలో మునిసిపల్ కార్మికులతో కలిసి బుద్ధదేవ్ చిత్రపటానికి పూల మాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భం గా రవికుమార్ మాట్లాడుతూ 11 ఏళ్ల పాటు బెంగాల్ ముఖ్యమంత్రిగా సిపిఎం నుంచి బుద్ధదేవ్ పనిచేశారని, బెంగాల్లో 34 వేలు సిపిఎం పార్టీతో పాటు వామపక్ష పార్టీలు ప్రభుత్వాన్ని ఎలాయని తెలిపారు. బుద్ధదేవ్ జీవితం ఆదర్శప్రాయమని, పశ్చిమ బెంగాల్ కు నిస్వార్థ సేవలు అందించారని తెలిపారు. ఆయన మృతి సిపిఎం పార్టీకి తీరని లోటు అని, ఆయనకు విప్లవ జోహార్లు అర్పిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కార్మికులు రమణ, ప్రసాద్, లక్ష్మీదేవి, సురేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా చెత్త సేకరణ వాహనాలు

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మల మడుగు మున్సిపాలిటీ పరిధిలో గత ప్రభుత్వం చెత్త సేకరణకు ఏర్పాటు చేసిన వాహనాలు ఏడాదిగా నిరుపయోగంగా ఉండడంతో రూ. లక్షలు ప్రజాధనం వృధా అవుతుందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ల్యాబ్ కార్యక్ర మంలో భాగంగా 06 వాహనాలు జమ్మల మడుగు నగర పంచాయతీ మంజూరు చేశారు. ఇవి అలంకారప్రాయంగా మారడంతో తడి చెత్త - పొడి చెత్త సేకరణ సరైన సమ యంలో జరగడం లేదని వారు వాపోతున్నారు. రూ. లక్షలు నిధులు ఖర్చు చేసి వాహనాలు మూలకు చేరడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు వివరణ కోరగా ఉప యోగంగా ఉన్న వాహనాలను త్వరగా మరమ్మ త్తులు చేసేందుకు చర్యలు చూసుకుంటామ న్నారు.

వైభవంగా రాములోరి గ్రామోత్సవం

విశాలాంధ్ర-రామాపురం : అంగ రంగ వైభవంగా కనుల పండగగా సీతారాముల మూలవిరాట్లు ఉత్సవ మూర్తుల గ్రామోత్సవం నిర్వహించారు. సీతారామ. లక్ష్మణ. హనుమంత సామెత శశిఖరం కు మహెూత్సవము లో భాగంగా శుక్రవారం మండలంలోని కల్పనాయునిచెరువు పంచాయతీ అగ్రహారంలో రెండవ రోజు మహాస్త్రవం జపాలు. హెూమాలు. వేద పండితులచే నిర్వహించారు.ఎర్రాన్ని నరసింహులు ఆలయంలో మూలవిరాట్ ఉత్సవమూర్తుల ను వితరణ చేస్తూ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

తాహసీల్దార్‌ను కలిసిన కౌన్సిలర్లు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల మండల తాహసీల్దార్‌గా తాజాగా బాధ్యతలు స్వీకరించిన శోభన్‌బాబును శుక్రవారం పురపాలిక కౌన్సిలర్లు మహ్మద్ ఆలీ, మోపూరి ప్రశాంత్ కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు. వీరు దుశ్శాలువలు, పూలమాలలతో తాహసీల్దార్‌ను సత్కరించారు. రఘురాముడు కూడా పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో గేదె మృతి

విశాలాంధ్ర-సిద్ధవటం : సిద్ధవటం మండలంలోని లింగంపల్లి గ్రామానికి చెందిన దళిత పాడి రైతు వెంకటసుబ్బయ్య ప్రతిరోజు మేత కోసం బర్రెలు తోలుకొని పోతుండగా ఎదురుగా కొన్ని బర్రెలు రావడంతో పంట పొలంలోకి బర్రె వెళ్లడంతో అకస్మాత్తుగా విద్యుత్ షాక్ తో 60 వేల రూపాయల బర్రె మృతి చెందిందని పాడి రైతు ఆవేదన వ్యక్తం చేశారు. తను గేదె ద్వారా జీవనోపాధి పొందుతున్నానని తమ కుటుంబం రోడ్డున పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మరియు మండల అధికారులు తక్షణమే మా కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతున్నారు.

సత్యనారాయణ వ్రతంలో మాజీ జెడ్పిటిసి జయమ్మ

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల కేంద్రానికి సమీపంలోని ఎగువ ఈడిగపల్లె హెచ్ పి పెట్రోల్ బంకు ఎదురుగా నూతన గృహప్రవేశం సందర్భంగా సత్యనారాయణ వ్రతం ప్రత్యేక పూజకు రెడ్డియ్య రాజు మాజీ జడ్పిటిసి యర్రపరెడ్డి జయమ్మ,కుమారుడు యర్రపురెడ్డి అజయ్ రెడ్డి,మిన్నంరెడ్డి గంగిరెడ్డి, మిన్నంరెడ్డి మౌర్యా రెడ్డి, యర్రపురెడ్డి ఆనంద రెడ్డి,లు నాగవేణి సుబ్బరామరాజు దంపతుల గృహప్రవేశానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

జీవన ప్రమాణాల పెంపునకు కృషి: ఎమ్మెల్యే ఆది

విశాలాంధ్ర–యర్రగుంట్ల : ప్రపంచ ఆది వాసీ దినోత్సవం వేళ రాష్ట్రంలోని గిరిజనులకు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జమ్మలమడుగు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలి పారు. జనజీవన ప్రధాన స్రవంతిలో గిరిజనులు భాగస్వాములు కావాలనేది ప్రభుత్వాల మూల సిద్ధాంతాల్లో ఒకటని గుర్తు చేశారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ లోతేటి శివ శంకర్, జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారులతో పాటు ఎమ్మె ల్యే ఆదినారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది మాట్లాడుతూ విద్య, వైద్యం, జీవన ప్రమాణాల పెంపు కోసం ప్రభుత్వాలు అనేక కార్యక్ర మాలు అమలు చేస్తున్నాయని గుర్తుచేశారు. గిరిజనుల థింసా నృత్యం ఎంతో ఆకట్టుకుంది. ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి వీరిని ఆప్యాయంగా పలుకరించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే, కలెక్టర్‌ను దుశ్శాలువలతో సత్కరించారు.

నూతన కళ్యాణమండపాన్ని ప్రారంభించిన అతికారి

విశాలాంధ్ర–సిద్దవటం : సిద్దవటం మం డలం లింగంపల్లి గ్రామపంచాయతీ లో శుక్రవారం అన్నపూర్ణ సహిత కాశీ విజ్ఞేశ్వర వీరాంజనేయ స్వామి కళ్యాణమండపాన్ని రాజంపేట నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు అతి కారి వెంకటయ్య ప్రారంభోత్సవం చేశారు. ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు అతి కారి వెంకటయ్య మాట్లాడుతూ లింగపల్లి గ్రామంలో కళ్యాణ మండపం నిర్మించడం చాలా సంతోషకరమని,గ్రామ సర్పంచ్ ప్రతినిధివెంకటేశ్వర్లు,ఆలయ అభివృద్ధి కోసం చేసిన కృషి మరువలేనిఅంశం అని ఆయన సొంతానికి ఏది కూడా ఆశించకుండా నిరుపేద కుటుంబాలకు ఎంతో ఉపయోగకరం గా కళ్యాణ మండపం నిర్మించాలని ఆయన చేసిన కృషి నిరంతరం ప్రజల మనసులో నిలిచిపోతుం దని ఆయన అన్నా రు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కళ్యాణ మండపానికి గ్రామ స్తులు దాతలు సహాయంతో నిర్మించామని ఒంటిమిట్ట మండలా నికి చెందిన నల్లయ్య కుమారులు,గుడి వెంకటరమణ, శ్రీనివాసులు వధువు గదులు నిర్మాణానికి పూర్తిగా సహాయం చేశారని వారి చేసే పనిలో భగవంతుడు ఎల్లవేళలా వారికి తోడుగా ఉండాలని ఆయన అన్నారు సింగంశెట్టి సుబ్బ రాయుడు కుటుంబం కళ్యాణ మండపానికి సహాయం చేశారని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఆలయంలో ప్రత్యేక కోలాటాలు భక్తులకు ఎంతగానో ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో అప్పినేని ప్రసాద్,జగన్ రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో ఉపకాల్వ తూముకు గేటు ఏర్పాటు

విశాలాంధ్ర– చెన్నూరు : ఆదినిమ్మాయిపల్లి ఆనకట్ట నుంచి కడప మెయిన్ కేసీ కెనాల్ కు సంబంధించి శివాలపల్లి గ్రామ సమీపంలో బుద్ధాయిపల్లి కేసీ కెనాల్ ఉప కాలువకు సాగునీరు అందించే తూము గేటుతో పాటు గేటు ఇరువైపుల దిమ్మెలు దెబ్బ తినడం జరిగింది. ఈ విషయాన్ని బుద్దాయిపల్లి చెన్నూరు గ్రామాలకు చెందిన ఆయకట్టు రైతులు కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఈ విషయంపై వెంటనే ఎమ్మెల్యే స్పందించి కేసీ కెనాల్ డిఈ, ఏఈలతో మాట్లాడడం జరిగింది. బుద్దాయిపల్లి కేసి ఉపకాలవ కింద 500 ఎకరాలకు పైగా రైతులు వరిసాగు చేయనున్నారు. ఉప కాలువ దెబ్బతిన్నడంతో నీరంతా వృధాగా పోతుందన్న ఉద్దేశంతో రైతులు కాలవ గేటు బిగించాలని కోరడం ఆయన వెంటనే స్పందించి కేసీ కెనాల్ అధికారులకు మరమ్మతులు చేయాలని సూచించడంతో రైతులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఈ మరమ్మత్తులు కూడా రెండు మూడు రోజులలో పూర్తి చేసి బుద్దాయిపల్లి కేసి ఉపకాలవ ద్వారా నీటిని వదలడం జరుగుతుందని చెప్పారు. ఇప్పుడు ఆ మరమ్మతులు కూడా పూర్తి చేయడం జరిగింది. ఈ ఉపకాలువ కింద ఉన్న రైతులు కాలవ గేటు బిగించడంపై రైతుల వర్షం వ్యక్తం చేస్తున్నారు.

గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించిన కలెక్టర్

విశాలాంధ్ర–రాయచోటి : ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, రాజంపేట రోడ్డులోని గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, విద్యార్థులతో మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసీ దినోత్స వాన్ని ఎందుకు జరుపుకుంటారు. ఆదివాసీ దినోత్స వం యొక్క ప్రాముఖ్యత ఏమిటి అనే విషయాల గురించి విద్యార్థులతో ముచ్చటించారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు శు భాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంచిపెట్టారు. ప్రభుత్వం ఆదివాసీల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వారికి అన్నిరంగాలలో మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆదివాసిల సంస్కృతి సాంప్రదా యాలు అపురూపమని, వారు గొప్ప ఐక్యత గలవారని కొనియాడారు. ఆదివాసీల అభివృద్ధికి ప్రత్యేక గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి వసతులు కల్పించడం జరిగిందన్నారు. ఇక్కడ చదివే ప్రతి విద్యార్థి బాగా చదివి కలెక్టర్‌లు, ఎస్పీలు, ఇంజనీర్ లు కావాలన్నారు. రాయచోటి గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత లేకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరి స్తామన్నారు. విద్యార్థులు ఆడుకునేందుకు విశాలమైన ఆట స్థలం కేటాయిం చేందుకు చర్యలు తీసుకుం టామ న్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ తేజస్విని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు నుంచి బెంగళూరుకు కొత్త రైలును ఏర్పాటు చేయండి

కేంద్ర రైల్వేశాఖ మంత్రికి ఎంపీ అవినాష్ రెడ్డి వినతి

విశాలాంధ్ర–పులివెందుల: వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరు నుంచి కర్నాటక రాజధాని బెంగళూరుకు కొత్తగా రైలు ఏర్పాటు చేయాలని కేంద్ర రైల్వేశాఖ మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్‌కు కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి విన్నవించారు. ఆ మేరకు ఆయన ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలుసుకుని రైలు ఏర్పాటుపై చర్చిం చారు. ఈ సందర్భంగా అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ రాయలసీమ జిల్లాలకు వైయస్ఆర్ కడప జిల్లా కేంద్ర బిందువు అన్నారు. కానీ దురదృష్టవశాత్తు ప్రస్తుతం కడప జిల్లా నుండి బెంగళూరు కు ఇప్పటివరకు ఎలాంటి రైల్వే సర్వీసులు లేవని , దీనివలన ఉద్యోగులు, అనారోగ్య సమస్యలతోను , ఇతర పనులతో కడప జిల్లా ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు పడుతోందన్నారు. అయితే ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న కడప –బెంగళూరు రైల్వే లైన్ ఇప్పటివరకు 260 కిలోమీటర్లకు 28 కిలోమీటర్ల పనులు మాత్రమే పూర్తయ్యాయన్నారు. ఈ పనులు చాల నెమ్మదిగా జరుగుతున్నాయన్నారు. అలానే ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంపై రైల్వే లైనుకు సంబంధించిన అలైన్మెంట్ మార్పుకు (పెండ్లిమర్రి నుండి పుట్టపర్తి వరకు)పంపిన ప్రతిపాదనలు కూడా చాలాకాలం నుండి కేంద్ర ప్రభుత్వం దగ్గర పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వేగవం తం చేసి పూర్తి చెయ్యాలని కోరినట్లు తెలిపారు. ప్రొద్దటూరు నుండి బెంగళూరు కు వయా ఎర్రగుంట్ల, ముద్దనూరు, కొండాపురం తాడిపత్రి, గుత్తి జంక్షన్ మార్గం ద్వారా క్రొత్త రైల్వే సర్వీస్ ను తక్షణం ప్రారంభించాలని లేదా ప్రస్తుతం నంద్యాల జంక్షన్ నుండి 03 ట్రైన్స్ బెంగళూరుకు వెళ్తున్నాయని. వాటిలో ట్రైన్ నంబరు 17211 కొండవీడు ట్రైన్ (మచిలీపట్నం నుండి బెంగళూరు) వయా నంద్యాల జంక్షన్ , గుత్తి జంక్షన్ ద్వారా బెంగళూరు వెళ్తుంది. ఈ ట్రైన్ ను నంద్యాల జంక్షన్ నుండి బనగానపల్లె, కోయిలకుంట్ల , జమ్మలమడుగు, ప్రొద్దటూరు, ఎర్రగుంట్ల, , ముద్దనూరు, కొండాపురం, తాడిపత్రి, గుత్తి జంక్షన్ ద్వారా మళ్లించి బెంగళూరు వెళ్లేలా చేస్తే చాలామంది ప్రజానీకానికి అలాగే ఈ మార్గంలో ఉనటువంటి సిమెంట్ ఫ్యాక్టరీస్ కు కూడా చాల ఉపయోగంగా ఉంటుందని తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో తిరుపతి పార్లమెంట్ సభ్యులు గురుమూర్తి కూడ వున్నారు,

పోస్టాఫీసు, రిజిస్టర్ కార్యాలయాలకు స్థలం కేటాయింపుపై బిటెక్ రవి హామీ

విశాలాంధ్ర–వేంపల్లి: తపాలా కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు సంబంధించి స్థలం కేటాయింపుపై పులివెందుల అసెంబ్లీ ఇన్‌చార్జి బిటెక్ రవి హామీనిచ్చినట్లు తెలుగు యువత మాజీ కార్యదర్శి ఎద్దుల శేషారెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఎస్ఎండి షబ్బీర్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటి వరకు పోస్ట్ ఆఫీస్ కు సబ్ రిజిస్టర్ కార్యాలయానికి సొంత భవనాలు లేవని పులివెందల నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి బీటెక్ రవి గారి దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆయన రెండు ఆఫీసులకు అనువుగా ఉన్న చోటు చూడండి అని భరోసా ఇవ్వడంతో శుక్రవారం వేంపల్లి లోని పోస్ట్ ఆఫీ స్ కు సంబంధించి అద్దె భవనం నుంచి సొంత బిల్డింగ్ మార్పుకు సంబంధించి పోస్టాఫీస్ సూపరెంట్ పంపిన పోస్ట్ ఆఫీస్ కు సంబంధించిన అధికారి అభిషేక్ వినతి పత్రం అందజేశారు. ఈ విషయాలను పై అధికారుల కు తెలియజేసి ఇక్కడ సొంత భవనం ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు అలాగే సబ్ రిజిస్టర్ వారి కార్యాలయం కూడా మార్చడానికి సబ్ రిజిస్ట్రార్ హరికృష్ణ గారికి వినతి పత్రం అంద జేస్తూ సబ్ రిజిస్టర్ కార్యాలయానికి కూడా సంత మార్కె ట్లోని ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాలలో లోకి సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటు చేస్తే బాగుంటుందని మాట మాటకి మార్చుకొనుటకు కష్టతరం అవుతుంది కాబట్టి సొంత మార్కెట్లోని భవనాలు అనువుగా ఉంటుందని సబ్ రిజిస్టర్ కార్యాలయం ప్రభుత్వసొంత భవనం గా స్థిరంగా ఉంటుంది అని వినతి పత్రంలో తెలియజేశారు..

12 నుంచి వైవీయూ డిగ్రీ ఇన్స్టంట్ పరీక్షలు

విశాలాంధ్ర–కడప వైవీయూ : వైవీయూ డిగ్రీ ఇన్‌స్టంట్ పరీక్షలు ఈనెల 12 నుంచి ప్రారంభమవుతాయని వై వి యు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రొ ఎన్ ఈశ్వర్ రెడ్డి తెలిపారు. అన్ని పరీక్షలు వైవీయూ క్యాంపస్‌లో మాత్రమే నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు చదువు తున్న కళాశాలల నుంచి హాల్‌టికెట్లు తీసుకోవాలన్నా రు. పరీక్ష టైం టేబుల్ కూడా అక్కడే లభిస్తుందన్నారు. పరీక్ష ప్రారంభమయ్యే సమయానికంటే అరగంట ముందే యోగి వేమన విశ్వవిద్యాలయం లోని ఏపీజే అబ్దుల్ కలాం సెంట్రల్ లైబ్రరీ పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

హత్యకేసును ఛేదించిన పోలీసులు

విశాలాంధ్ర–రాయచోటి : కలకడ మండలం కదిరాయి చెరువు గ్రామం వద్దేపల్లి సమీపంలో జులై 30 తేదీ అర్ధరాత్రి జరిగిన రామచంద్ర (45) హత్య కేసును పోలీసులు ఎట్టకేలకు చేదించారని అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తెలిపారు. శు క్రవారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ జులై 30వ తేదీ రాత్రి పొలం వద్దతన కొడుకులతో కలిసి నిద్రిస్తున్న సమయంలో ఏడుగురు నిందితులు కలిసి హత్య చేసినట్లు ఆయన తెలిపారు. ఏడుగురు నిందితులను అరెస్ట్ చేసి నిందితుల దగ్గర రెండు రాడ్లు, 6 మొబైల్ ఫోన్స్, రూ. 17080 రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పెట్టనున్నట్లు తెలిపారు. కేసును ఛేదించిన పోలీసులను ఎస్పీ అభినందించారు.

స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నికలు ఏకగ్రీవం

విశాలాంధ్ర–ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండలంలో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా ప్రశాంతంగా జరిగా యని ఒంటిమిట్ట ఎంఈఓ వెంకట సుబ్బయ్య తెలిపారు. 45 ప్రాథమిక పాఠశా లలు, 3 ప్రాథమికోన్నత పాఠశాలలు 5 హైస్కూల్‌ల లో ఏకగ్రీవ ఎన్నికలు జరిగాయన్నారు.

ఉపాధి హామీ కూలీల వేతనాలు విడుదల

విశాలాంధ్ర–ఒంటిమిట్ట : ఉపాధి హామీ కూలీల వేతనాలను ప్రభుత్వం విడుదల చేసిందని ఉపాధి హామీ అసిస్టెంట్ ప్రాజెక్ట మేనేజర్ నాగార్జున నాయుడు తెలిపారు. ఒంటిమిట్ట మండలంలో మూడు నెలలుగా ఉపాధి హామీ కూలీలకు సుమారు 40లక్షల కూలిడబ్బులు విడుదలకావాల్సి ఉందన్నారు.

పొలంబడితో నాణ్యమైన ఆహారోత్పత్తులు

విశాలాంధ్ర–గాలివీడు: పొలంబడి కార్యక్ర మంతో రైతులు పురు గుమందుల అవ శేషాలు లేని నాణ్యమైన ఆహారోత్పత్తులు సాధించవచ్చని లక్కిరెడ్డిపల్లి వ్యవసాయ సంచాలకులు జయరాణి తెలిపారు.శు క్రవారం మండలంలోని నూలివీడు గ్రామం లో వ్యవసాయ అధికారి మురళీధర్ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన పొలంబడి కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు అనుసరించాల్సిన యాజమాన్య పద్ధతులు, వేరుశనగ పంటలో తీసుకోవాల్సిన సస్య రక్షణ చర్యలు,విత్తనం నుండి విక్రయం వరకు క్షుణ్ణంగా తెలియజేశారు. ఈకార్య క్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు, పాల్గొన్నారు.

విశేష అలంకరణలో కోర్టులో గంగమ్మ

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె పట్టణం బెంగళూరు రోడ్డులోని కోర్టులో గంగమ్మ శ్రావణ శుక్రవారం సందర్భంగా విశేష అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు అమ్మవారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి, అభిషేకాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారి అభిషేక కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం అమ్మవారికి నైవేద్య రూపంలో సమర్పించిన తీర్థ, ప్రసాదాలను భక్తులకు పంచిపెట్టారు.

ఏఐఎస్ఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర- రామసముద్రం: అన్నమయ్య జిల్లా రామసముద్రం మండల ఏ ఐ ఎస్ ఎఫ్ నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు ఓబులేష్ మాట్లాడుతూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య కు భారతదేశంలో ఘనమైన పోరాట చరిత్ర ఉంది. స్వాతంత్ర్యం రాకపూర్వమే ఉత్తర ప్రదేశ్లోని లక్నో నగరంలో 1936 ఆగస్టు 12 న ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించిందని తెలిపారు పేద విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం, స్కాలర్షిప్ల మంజూరు, కాస్మోటిక్ చార్జీల పెంపు, మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపై నిరంతరం పోరాటాలు సాగిస్తోందన్నారు. రామసముద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సభ్యత్వ నమోదు నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారుఅధ్యక్షులుగా ఎం.చరితకార్యదర్శిగా కోశాధి కారిగా వంశీ లను ఎన్నుకున్నట్లు చెప్పారు కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థులు పాల్గొన్నారు

కార్మిక సమస్యలు పరిష్కారం కోసం ఏఐటీయూసీ ధర్నా

విశాలాంధ్ర-మదనపల్లె: క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో క్విట్ కార్పొరేట్ క్విట్ మోడీ నినాదం పేరుతో కార్మిక సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ శుక్రవారం మదనపల్లి హెడ్ పోస్టాఫీసు వద్ద ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి తిరుమల మాట్లాడుతూ కార్మిక విధానాలనే నష్టం చేసే పరిధిలో కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న లేబర్ కోళ్లను రద్దు చేయాలని, అదేవిధంగా రైతాంగా ఉన్న తీసుకొచ్చిన నల్ల మూడు చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు. మున్సిపల్ కార్మికులకు సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ఇంజనీర్ కార్మికులకు గాని స్కూల్ స్వీపర్లు గాని కనీస వేతనం ఇవ్వాల్సినదిగా కూటమి ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు. అదేవిధంగా డైలీ వేజ్ లో పనిచేస్తున్న 80 మంది కార్మికులకు జీతం అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు దేవా, హరి ,చంద్ర ,నరసింహులు, మల్లీ, శంకర్ ,నాయక్, కృష్ణప్ప తదితరులు పాల్గొన్నారు.

మాత శిశు సంక్షేమం ఆరోగ్య పరీక్షలతో సాధ్యం

విశాలాంధ్ర- పీలేరు : గర్భిణీ కాలములో వచ్చే ఆరోగ్య సమస్యలు ఆరోగ్య పరిక్షలతో సమసిపోతాయని డాక్టర్ రమేష్ రెడ్డి గర్భిణిస్త్రీలకు హితవు పలికారు.శుక్రవారం పిహెచ్సి తలుపులలో నిర్వహించిన ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రదాన వైద్యాధికారి రమేష్ రెడ్డి,గర్భిణీ కాలములో తల్లి అనారోగ్యం ప్రభావం ,బిడ్డ ఆరోగ్యం పై చెడు ప్రభావం పడకుండా, ఆరోగ్య పరిక్షల ఆవశ్యకతను గర్భిణిలకు వివరించారు.పర్యవేక్షకులు కృష్ణయ్య సహకరముతో ఆరోగ్య పరీక్షలకు హాజరైన 27 మంది గర్భిణీలకు బ్రెడ్లు,పండ్లు,పాలు పంచి పెట్టారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య,పర్యవేక్షకు కృష్ణయ్య, ఏఎన్యం ఫామున్నీసా,సి హెచ్ఓలులావణ్య,కుముదా,ఆశా కార్యకర్తలు, గర్భిణలు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడులు:12 మంది అరెస్ట్

రూ.41,600 నగదు 20 బైకులు స్వాధీనం

విశాలాంధ్ర-గుర్రంకొండ: శుక్రవారం పేకాట స్థావరంపై దాడులు జరిపి 12మంది పేకాట రాయుళ్లను అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ నాగార్జునరెడ్డి తెలిపారు. వివరాలు.. గుర్రంకొండ మండలంలోని కుమ్మరపల్లె గ్రామానికి సమీపంలోని అడవిలో పెద్ద ఎత్తున పేకాట ఆడుతున్నట్లు ముందస్తు సమాచారం అందిందన్నారు. ఈ మేరకు వెంటనే సిబ్బందితో జూదం స్థావరం వద్దకు మారు వేషాల్లో వెళ్లి దాడులు జరిపగా 12మంది పేకాటా రాయుల్లు పట్టుబడినట్లు తెలిపారు. జూదరుల వద్ద పేక ముక్కలు, రూ41,600నగదు, 20 బైకులను స్వాధీనం చేసుకుని కేసు నమోదుచేసి అరెస్టుచేసినట్లు ఎస్ఐ తెలిపారు వీరి వెంట హెడ్ కానిస్టేబుల్ రమణ వేణుగోపాల్ జగదీష్ హెూమ్ గార్డ్స్ రాఘవ రెడ్డి మదీనా పాల్గొన్నారు

పంచాయతీలను ఆదర్శవంతంగా అభివృద్ధి చేయండి

సర్పంచులు, కార్యదర్శులకు డిపిఓ ధనలక్ష్మి

విశాలాంధ్ర-మదనపల్లి : పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికబద్ధంగా పనిచేయాలని మదనపల్లి మండల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు జిల్లా పంచాయతీ అధికారిణి ఎం.ధనలక్ష్మి సూచించారు. ఆర్జీఎస్ఏ స్కీమ్ కింద ఏపీసిర్డ్ పీఆర్ వారి ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు రిఫ్రెషర్ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రెండవ రోజు శుక్రవారం ఈ కార్యక్రమానికి డిపిఓ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఇందులో భాగంగా మండలంలోని సర్పంచులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులకు శానిటేషన్, ఎస్ డబ్ల్యూపిసి, జీపీడీపీ అనే అంశాలపై ప్రతీ గ్రామ పంచాయతీ చూడచక్కని గ్రామపంచాయతీలుగా రూపొందించాలన్నారు. జిల్లా కలెక్టర్ మొదటి స్థానము పొందిన పంచాయతీకి రూ.25,000 బహుమతి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అలాగే అన్ని గ్రామ పంచాయతీల యందు పీఆర్ - వన్ యాప్ ద్వారా ప్రస్తుతము జరిగే శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలైన క్లోరినేషన్, మురుగునీటి కాలువలు శుభ్రం చేయుట, గార్బేజ్ హీప్స్ క్లియర్ చేయడము మొదలైన కార్యక్రమాలు పూర్తిస్థాయిలో నిర్వహించి ఫొటోస్ అప్లోడ్ చేయాలని తెలిపారు. వైద్య శాఖ సిబ్బందితో కలసి ఫ్రైడే డ్రైడేని సర్పంచులు అందరూ నిర్వహించాలని, ఎస్ డబ్ల్యూ పీసిలన్నీ పూర్తిగా ఫంక్షన్ లోకి తీసుకుని రావాలని తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్య పనులు ముమ్మరం చేయాలన్నారు. ప్రజలు సీజనల్ వ్యాధులు బారిన పడకుండా తరచూ పాగింగ్ చేయాలని, తాగునీటి ట్యాంకర్లను ప్రతి 15 రోజులకు ఒక్కసారి శుభ్రం చేయాలన్నారు. సర్పంచులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో ముందుకు సాగాలని తద్వారా ప్రతి పంచాయతీని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దాలన్నారు. ఆర్థిక సంఘం నిధులను ఎప్పటికప్పుడు వినియోగించుకోవాలని సూచించారు. ఇప్పటికే మూడు సంవత్సరాలు పాలన కాలం ముగిసిందని, ఇక రెండు సంవత్సరాలు పదవీకాలం ఉందని, దీనిని దృష్టిలో ఉంచుకొని పంచాయతీల అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిల్ పిఓ నాగరాజు, ఎంపీడీవో భాను ప్రసాద్, ఈఓపీఆర్డి దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో పడకేసిన పారిశుధ్యం

విశాలాంధ్ర- పీలేరు :-పీలేరు మండలం దొడ్డిపల్లి గ్రామం శివరామపురంలో పారిశుధ్యం పడకేసింది దానికి తోడుగా గ్రామస్తులు వీధులు ఆక్రమించుకొని పంచాయతీ వారు వేసిన సిమెంట్ రోడ్లపై రాళ్లు, రప్పలు,మట్టికుప్పలు వేసి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తూ గ్రామస్తులకు ఇబ్బంది కల్పిస్తున్నారు. చెదురు ముదురు వర్షాలు కురవడంతో చెట్లు,చేమ మొలిచి పాములు చేరడం,చెత్తాచెదారం పేరుకు పోవడంతో చీటీగలతో రోగాల బారిన పడుతూ బిక్కు బిక్కుమంటున్న గ్రామస్తులు.దాంతో గ్రామంలోకి ఏవైనా వాహనాలు,ఎగేజీలు తీసుకు వెళ్లాలన్నా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పంచాయతీ అధికారులు లకు గ్రామస్తులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించు కోవడంలేదు.విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ఇంకా వైసీపీ నిద్ర మత్తు వీడని సంబంధిత అధికారులపై గ్రామాల్లో పెద్దఎత్తున విమర్శలు వెలువెత్తు తున్నాయి.కారణం గతంలో వైసీపీ ప్రభుత్వంలో పనిచేసిన వారు బదిలీ కాకపోవడంతో ఆ వాసన ఇంకా పోలేదంటూ గ్రామస్తులు విమర్శలు చేస్తున్నారు.గ్రామంలో ఇలా జరుగుతుంది దీని మీద చర్యలు తీసుకోండి అంటూ ఫిర్యాదు చేసిన కనీస స్పందన ఉండదు. ఆపై అదే ఆదికారి మళ్లీ వైసీపీ కార్యకర్తలకు చెరవాణి ద్వారా సమాచారం అందిస్తున్నారు.అంటే ప్రభుత్వాలు మారినా అధికారుల తీరు మారడం లేదంటూ తీవ్ర ఆరోపణలు వచ్చినా ససేమిరా అంటున్న పంచాయతీ అధికారులు.ఈ సమస్యలపై పై స్థాయిలో ఉన్న పంచాయతీ అధికారులు స్పందించి గ్రామస్తులకు తగు న్యాయం చేయాలని కోరుతున్నారు.పల్లెల్లో ఉన్న సమస్యలపై స్పందన కార్యక్రమంలో సంబంధిత అధికారులకు అర్జీ ఇవ్వనున్నట్లు తెలిపారు.

గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న భూపేష్ రెడ్డి

విశాలాంధ్ర-కొండాపురం: మండలంలోని సిరిగేపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు అల్లపురెడ్డి రమణారెడ్డి మరియు బుక్కపట్నం గ్రామానికి చెందిన పెద్దిరాజు యాదవ్కు చెందిన నూతన గృహ ప్రవేశం కార్యక్రమంలో జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులకు చెందిన శుభకార్యాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ నాగేశ్వర రెడ్డి, బీజేపి మండల కన్వీనర్ నాగిరెడ్డి, గండ్లూరు శంకర్రెడ్డి, రామసుబ్బారెడ్డి, రామకృష్ణ, సురేష్, పి.వి నరసింహారెడ్డి, అంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవంవేడుకలు

విశాలాంధ్ర- పీలేరు :- ఆంధ్ర ప్రదేశ్ గిరిజన యానాది సేవా సంఘం (ఏ.పి.జి. వై.ఎస్.ఎస్) ఆధ్వర్యంలో "ప్రపంచ ఆదివాసి దినోత్సవం" స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూడలిలో ఘనంగా జరిగింది. వివిధ ప్రజా సంఘ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. 'జై ఆదివాసి- జై జై ఆదివాసి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ల ఐక్యత వర్ధిల్లాలి' అని నినాదాలు ఇచ్చారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గిరిజన యానాది సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పులి శ్రీనివాసులు మరియు గౌరవ అధ్యక్షుడు జానం గంగిరెడ్డి ప్రపంచ ఆదివాసి దినోత్సవం" యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీల సాంప్రదాయ పద్ధతుల ద్వారా ప్రకృతిని కాపాడడంలో మరియు సహజ వనరులను సంరక్షించడంలో ఆదివాసులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో పై సంఘం నాయకుడు చుక్కలపాటి ఆదినారాయణ, గిరిజన నాయకులు కిల్లా విజయ్ కుమార్, మాల మహానాడు రాష్ట్ర నాయకుడు తుమ్మల ధరణి కుమార్, బాస్ జిల్లా కో కన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు, దళిత సీనియర్ నాయకుడు గట్టప్ప, ఎమ్మార్పీఎస్ పీలేరు నియోజకవర్గ ఇంచార్జ్ గండికోట వెంకటేష్, బీసీ సంఘం నాయకులు మహేష్ యాదవ్, మేము సైతం సమాజం కోసం అధ్యక్షులు షాహిన్ షా, బుజ్జు(మోదీన్ భాష),మర్రిపాటి లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

సెమిస్టర్ ఫలితాలలో

సత్తా చాటిన వేదవ్యాస విద్యార్థులు

విశాలాంధ్ర -ప్రొద్దుటూరు: యోగివేమన యూనివర్సిటీ డిగ్రీ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో శ్రీ వేదవ్యాస డిగ్రీ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచారని కళాశాల కరస్పాండెంట్ ఎల్.నాగేశ్వర్ రెడ్డి తెలిపారు. రెండవ సెమిస్టర్ బీఎస్సీ విభాగంలో వి.మన్విత రెడ్డి 9.75, జి.గౌస్ బి 9.17, సాజిదా రెహామాని 9.08, బి.కామ్(కంప్యూటర్) విభాగంలో జి.మౌనిక 9.00, యస్.అర్పియా 8.92, పి.భారతి 8.87, నాల్గవ సెమిస్టర్ యంపిసిఎస్ విభాగంలో ఎ.నాగ సుష్మిత 9.23, యస్.చాంద్ బి 8.87, యంయస్సిఎస్ విభాగంలో కె.అనూష 8.53, జె.ఆయేషా 8.28. బి.కామ్(కంప్యూటర్) విభాగంలో ఎస్.అతిఫా బాను 9.10, కె.పూజిత 9.02 సాధించారని తెలిపారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రెసిడెంట్ జి.సుదర్శన్ రెడ్డి, యన్యస్యస్ కోఆర్డినేటర్ రామలక్ష్మిరెడ్డి, నాగరాజు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

పేకేటి వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో
అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న మిట్స్

విశాలాంధ్ర-మదనపల్లె: అంగళ్ళు లోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల మరియు పేకేటి వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ మధ్య అవగాహన ఒప్పందం కుదుర్చు కున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. సాంకేతిక విద్యా ప్రక్రియను సుసంపన్నం చేయడానికి మరియు సివిల్ ఇంజనీరింగ్ క్రమశిక్షణలో విద్యార్థులకు అందించే విద్య యొక్క నాణ్యతను పెంపొందించడానికి సంయుక్తంగా పని చేయడానికి ఈ అనుబంధ ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆయన అన్నారు. ఇందులో విద్యార్థులకు నైపుణ్యం ఆధారిత శిక్షణ, విద్య, ప్లేస్‌మెంట్‌లో సహాయం, ఇంటర్న్‌షిప్ అందించడం, నిపుణుల ఉపన్యాసాలు, అతిథి ఉపన్యాసాలు వంటి వాటి లో సహకారం ఈ కంపెనీ తరుపున ఉంటుందని ఆయన అన్నారు. కళాశాల చివరి సంవత్సరం సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థుల కు ఉమ్మడి మార్గదర్శకత్వంలో ప్రాజెక్ట్ వర్క్ లను, పరిశోధనను ఎంచుకోవడానికి మరియు నిర్వహించడానికి ఈ కంపెనీ తరుపున అందిస్తారని అని ఆయన అన్నారు. ఈ ఒప్పంద కార్యక్రమం లో అసిస్టెంట్ ప్రొఫెసర్ సుదీర్ తదితరులు పాల్గొన్నారు.

పీలేరులో అక్రమాలు లేఅవుట్లపై చర్యలు తీసుకోవాలి
సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి ఎల్ వెంకటేష్ డిమాండ్

విశాలాంధ్ర- పీలేరు :-పీలేరు గ్రామపంచాయతీలో అనేక రకాలుగా అక్రమ లేఅవుట్లు వేసి డబ్బులు స్వాహా చేసినటువంటి పరిస్థితి ఉందని దీనిపైన పూర్తి సమాచారం ఇవ్వండి అని సమాచార హక్కు చట్టం ప్రకారం సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి ఎల్ వెంకటేష్ గా పీలేరు ఎంపీడీవో గారిని అడగడం జరిగిందని దానికి సంబంధించి వివరణ వారు కూడా ఇవ్వడం జరిగిందన్నారు పీలేరు గ్రామపంచాయతీలో కేవలం బీవీ రెడ్డి నగర్ కు మాత్రమే ప్రభుత్వ అనుముతులు ఉన్నాయి మరి ఎటువంటి లే అవుట్లకు అనుమతులు లేవు అని స్పష్టంగా ఎంపీడీవో కార్యాలయం నుంచి సమాచారం ఇవ్వడం జరిగిందని వారన్నారు గతంలో తిరుపతి రోడ్డు, చిత్తూరు రోడ్డు నాగిరెడ్డి కాలనీకి సంబంధించిన రికార్డులు సరిగ్గా లేవు అక్కడ ప్రభుత్వ అనుమతి పొందకుండా చాలావరకు ప్రభుత్వ భూములు స్వాధీనం చేసుకున్నారు అని మేము సిపిఐ గా గతంలో పోరాటం చేసేమన్నారు అదేవిధంగా పీలేరు మండల పరిధిలో ప్రభుత్వ భూములు కబ్జాలు పాలైపోయాయి వీటి మీద చర్యలు తీసుకోండి అని ఆందోళన చేయడం జరిగిందని వారు అన్నారు ఇదే విషయంపై పీలేరు మండల పరిధిలో 400 కోట్ల ఓ అక్రములు జరిగాయని సాక్షాత్తు ప్రస్తుత ఎమ్మెల్యే గతంలో చెప్పడం జరిగిందని దీనిపైన మేము అధికారంలోకొస్తే విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని హామీ కూడా ఇవ్వడం జరిగిందన్నారు ఇప్పుడు సిపిఐ గా ఈ విషయంపై విచారణ చేపించాలని తాము డిమాండ్ చేస్తున్నామని వారు అన్నారు

పూర్ణ ఫ్యామిలి గార్డెన్ ప్రారంభం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మండలం చౌటపల్లె వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన పూర్ణ ఫ్యామిలీ డాబా గార్డెన్‌ను ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ప్రారంభించారు. శుక్రవారం జమ్మలమడుగు రోడ్డు చౌటపల్లె వద్ద పూర్ణ ఫ్యామిలి డాబా గార్డెన్ ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు రుచికరమైన భోజనం అందించేందుకు పూర్ణ ఫ్యామిలి డాబా గార్డెన్‌ను ఏర్పాటుచేశారన్నారు. ఈ కార్యక్రమంలో చౌటపల్లె లక్ష్మిరెడ్డి, ఆరవేటి శ్రీనివాసులు, దొరసానిపల్లె ఉపసర్పంచ్ లక్ష్మినారాయణ రెడ్డి, శివప్రసాద్ రెడ్డి, ఘంటసాల, నాగార్జున రెడ్డి, ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం జిల్లా కార్యదర్శిగా అరకటవేముల పృథ్వీనారాయణ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఈనెల 11 నుంచి 13వ తేది వరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించాలని ప్రధాని నరేంద్రమోడి పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమం దిశా నిర్దేశాలను మండల స్థాయి నాయకులతో జిల్లా అధ్యక్షులు శశిభూషన్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భారతీయ జనతా యువ మోర్చా జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్ బీజేవైఎం జిల్లా కమిటీ నందు బీజేవైఎం జిల్లా కార్యదర్శిగా అరకటవేముల పృథ్వీనారాయణను నియమిస్తున్నట్లు నియామక పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా పృథ్వీ నారాయణ మాట్లాడుతూ పార్టీ నాపై ఉంచినటువంటి బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ సుబ్బారెడ్డి, ఉట్టి శ్రీను, కడప జిల్లా ఇంచార్జ్ వెంకటేశ్వర్ రెడ్డి, ప్రొద్దుటూరు అసెంబ్లీ కన్వీనర్ పర్లపాడు గౌరీశంకర్, అరకటవేముల హరినారాయణతో పాటు బీజేపి నాయకులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే నవాజ్ బాషా పాలన అవినీతిమయం
అధికారులతో కలిసి రూ.200 కోట్ల అనధికార లేఔట్లకు అనుమతి - నిజాయితీ పరుడునని చెప్పుకోవడం హాస్యాస్పదం

విశాలాంధ్ర-మదనపల్లి : మాజీ ఎమ్మెల్యే నవాజ్ బాషా పాలన అవినీతిమయమని అధికారులతో కలిసి రూ. 200 కోట్ల అనధికార లేఔట్లకు అనుమతిచ్చారని, అలాంటి వ్యక్తి తాను నిజాయితీ పరుడునని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందని మాజీ మున్సిపల్ చైర్మన్ ముజీబ్ హుస్సేన్ ఆరోపించారు. శుక్రవారం తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయం నందు రికార్డుల దగ్ధం అంశంపై తాను తెల్లకాగితం లాంటి వాడినని, అవినీతి, అక్రమాలకు తాను దూరమని మాజీ ఎమ్మెల్యే నవాజ్ బాషా చెప్పిన విషయాలను ఆయన గుర్తు చేశారు. మదనపల్లి పరిసరాలలో అనధికార లేఔట్ లు ఏర్పాటు చేసి కోట్లాది రూపాయలు ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారన్నారు. మాజీ ఆర్డీవోలతో కలిసి అంతులేని అవినీతికి నవాజ్ బాషా పాల్పడ్డారని విమర్శించారు. దీని వెనుక మాజీ మంత్రి పెద్దిరెడ్డి హస్తం ఉందని పేర్కొన్నారు. అంతేకాకుండా ఆయనకు వ్యతిరేకంగా ఎవరైనా విమర్శలు చేస్తే వారిపై కక్షపూరితంగా వ్యవహరించడం ఆయన నిజ స్వరూపమన్నారు. అందుకు తానే నిదర్శనమని, తన మెడికల్ దుకాణాన్ని తప్పుడు ఆరోపణలు చేసి మూసి వేయించారన్నారు. ఇకపోతే మదనపల్లి నియోజకవర్గం వక్ఫ్ బోర్డుకు సంబంధించిన రూ. 200 కోట్లు వైకాపా ప్రభుత్వానికి అప్పనంగా అప్పగించారన్నారు. తాను ప్రభుత్వం నుండి రూ. 500 కోట్లు తీసుకొచ్చి ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి కృషి చేస్తానని చెప్పి, ఒక్క రూపాయి తీసుకొచ్చిన పాపాన పోలేదన్నారు. చాలామంది అధికారులు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారన్నారు. మాజీ ఎమ్మెల్యే వ్యవహార శైలిపై ఆయన సోదరుడు ప్రస్తుత ఎమ్మెల్యే షాజహాన్ బాషా విమర్శలు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. సబ్ కలెక్టర్ కార్యాలయం ఘటన వెనుక తన హస్తం లేకపోతే ప్రభుత్వానికి సంబంధించిన పత్రాలు ఎందుకు తన నివాసంలో ఉంచుకున్నారని ప్రశ్నించారు. సబ్ కలెక్టర్ కార్యాలయం ఘటనలో సిఐడి వెల్లడించే నివేదికతో ఎవరు తెల్లకాగితమో, ఎవరు నిజాయితీ పరులో తెలిసిపోతుందన్నారు.

పీలేరు అర్బన్ సీఐగా యుగంధర్

విశాలాంధ్ర-పీలేరు:- నూతన పీలేరు అర్బన్ సీఐ గా యుగంధర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు గతంలో వైయస్సార్ జిల్లా బద్వేల్లో సీఐ గా పనిచేస్తూ బదిలీపై పీలేరు విచ్చేశారు ఇక్కడున్న సీఐ మోహన్ రెడ్డి రాయచోటి లో విఆర్ కు వెళ్లారు. ఈ సందర్భంగా నూతన సీఐ మాట్లాడుతూ పీలేరు పట్టణంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని తెలిపారు. పీలేరులో నెలకొని ఉన్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తామని అలాగే ఫిర్యాదుదారులు తమను నేరుగా సంప్రదించి న్యాయం పొందాలని ఆకాంక్షించారు.

టిడిపి నాయకులపై విచక్షణరహితంగా దాడి

విశాలాంధ్ర-మదనపలి: టిడిపి నాయకులపై కొందరు వ్యక్తులు విచక్షణరహితంగా దాడికి పాల్పడ్డారు. దీంతో ముగ్గురు గాయపడడంతోపాటు కారు అద్దాలు ధ్వంసమయ్యాయి. గాయపడిన ప్రవీణ్ రాయల్, హేమంత్ కుమార్, అజయ్ తదితరులు శుక్రవారం టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ రాయల్ మాట్లాడుతూ నా స్నేహితులు హేమంత్ కుమార్, అజయ్ లు కలిసి కారులో స్థానిక జ్ఞానోదయ గ్రౌండ్ కు వెళుతుండగా అక్కడ కొంతమంది అల్లరి మూకలు గొడవపడుతున్నారు. వారిని సముదాయించే క్రమంలో తమపైన వారు మూకుమ్మడిగా రాళ్లతో దాడి చేశారన్నారు. మాకు రక్త గాయాలు కావడంతో ఆసుపత్రిలో చికిత్స చేసుకోవడం జరిగిందన్నారు. వ్యక్తిగత కక్షలతోనే వైసీపీకి చెందిన వారే ఈ దాడికి పాల్పడి ఉంటారని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. దాడి చేసిన వారు మత్తుపదార్థాల సేవించినట్లు అనుమానం వ్యక్తం చేశారు. కావున టూ టౌన్ పోలీస్ అధికారులు చొరవ తీసుకొని తమపై దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని విజ్ఞప్తి చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నారు.

కార్యకర్తలకు అండగా టిడిపి

విశాలాంధ్ర-పీలేరు: కార్యకర్తలకు అండగా టిడిపి అనునిత్యం, ఎల్లప్పుడు అండగా ఉంటుందని టీడీపీ క్రియశీలక సభ్యులు, ఉమ్మడి జిల్లా మాజీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి, పీలేరు టిడిపి మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు నంద్యాల మణి పేర్కొన్నారు. ఈ సందర్భంగా నంద్యాల మణి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ జెండాను మోస్తూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ పార్టీని బలోపేతం చేయుటకు ఆహర్నిశలు కృషి చేశామని తెలిపారు. ఈ నేపథ్యంలో పార్టీ అండదండలు సహాయ సహకారాలతో తమకు జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గాను, పీలేరు టిడిపి మండల పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా స్వయంగా తమ అధినేతనారా చంద్రబాబు నాయుడు ఎంపిక చేసి ఎన్నుకున్నారని తెలిపారు. ప్రస్తుతం పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషన్ కుమార్ రెడ్డి ఆయన అండదండలతో సహాయ సహకారాలతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి
ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు సువర్ణ రాజు మాదిగ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఎస్సీ వర్గీకరణ రాష్ట్రాలు జీవోలు ఆర్డినెన్స్ ద్వారా కాకుండా చట్టబద్ధత కల్పించాలని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు సువర్ణ మాదిగ తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రింకోర్టు ఇచ్చిన తీర్పుకు కృతజ్ఞత సభ శుక్రవారం ఢీల్లీలోని ఏపీ భవన్‌లో జరిగింది. ఈ సభకు ఏపీ ఎమ్మార్పీఎస్ మరియు తెలంగాణ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు సువర్ణ రాజు మాట్లాడుతూ ఎస్సీ వకీర్గకరణ రాష్ట్రాలు జీవోలు ఆర్డినెన్స్ ద్వారా కాకుండా పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పిస్తే బాగుంటుందని అన్నారు. అదేవిధంగా అమరులైనటువంటి వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సుప్రింకోర్టు ఇచ్చిన తీర్పుకు కృతజ్ఞతగా ప్రతి ఒక్కరూ సుప్రింకోర్టుకు హర్శం వ్యక్తం చేశారని అన్నారు. రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్ మాదిగ మాట్లాడుతూ మాదిగ, మాదిగ ఉప కులాలకు న్యాయం జరగాలంటే చట్టబద్ధమైన వర్గీకరణ కావాలని తాత్కాలిక వర్గీకరణ వల్ల అప్పటికి మాత్రమే మేలు జరుగుతుందని కానీ భవిష్యత్తులో వర్గీకరణకు ప్రమాదం రావోచ్చని తెలిపారు. దయచేసి బిజెపి ప్రభుత్వం వర్గీకరణ అంశం పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువసేన ఉపాధ్యక్షులు సాకె నారాయణ స్వామి, కేశేపల్లి నాగేంద్ర, తీట్ల రాజేష్, మేరిబాబు, రాజేశ్వరి, మద్దిలేటమ్మ, దాసు, సుబ్బరాయుడు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కోర్టు కేసులో ఉన్న తమ భూమిని అధికారులు
తమ ప్రత్యర్థులతో చేతులు కలిపి దున్నించారు

విశాలాంధ్ర-మదనపల్లె:- కోర్టు కేసులో ఉన్న భూమిని తమను బెదిరించి పోలీసు, రెవెన్యూ అధికారులు బలవంతంగా తమ ప్రత్యర్థులతో చేతులు కలిపి దున్నించారని రామసముద్రం మండలం నారిగానిపల్లి పంచాయతీ పూలకుంట్ల వారిపల్లెకు చెందిన లక్ష్మన్న ఆరోపించారు. శుక్రవారం లక్ష్మన్న తన కుటుంబ సభ్యులతో కలసి తమకు న్యాయం చెయ్యాలని కోరుతూ మదనపల్లె ప్రెస్‌క్లబ్‌ను ఆశ్రయించారు. కోర్టులో ఉన్న భూమిని పోలీసులు కావాలని ఇలా తమ ప్రత్యర్థులకు వత్తాసు పలుకుతూ తమకు అన్యాయం చేస్తున్నాని తమకు న్యాయం చెయ్యాలని కోరారు.

సుందరంగా చెత్త నుండి సంపద తయారీ కేంద్రం

విశాలాంధ్ర - వీరబల్లి : మండలంలోని మట్లి గ్రామ పంచా యతి నందు క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్‌గా ఎంపికైన సందర్భంగా సర్పంచ్ సోమారపు నాగార్జున ఆచారి ఆధ్వర్యంలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రం ను అత్యంత సుందరీకర ణంగా తయారు చేయడమైనది. అలాగే గ్రామపంచాయతి లో అన్ని గ్రామాల యందు శానిటేషన్ పనులు నిర్వహించి పరిసరాల శుభ్రం చేయడమైనది. అలాగే పరిసరాల చుట్టూ పూల మొక్కలు మరియు కూరగాయలు తోటలు పెంచడమై నది. అలాగే గ్రామంపంచాయతీ లో ప్రజలు కు వారి గృహాల యందు పరిశుభ్రత పాటించాలని సూచనలు చేయడమైనది. అలాగే గ్రామపంచాయతీ లో ప్రతి ఇంటికి తడి చెత్త పొడి చెత్త వేరుగా చేయుటకు చెత్త బుట్టలు పంపిణీ చేయడమైనది. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ కె. రామచంద్ర రెడ్డి, ఆర్‌డబ్లుఎస్ ఏఈ కె. కృష్ణయ్య, ఏపీఓ నాగరాజ పంచాయతీ కార్యదర్శి కె. వరప్రసాద్, బిల్ కలెక్టర్, సురేంద్ర పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర-పులివెందుల: మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల" ఆధ్యాపకులు పేర్కొన్నారు. పట్టణ పరిధిలో ఫుడ్‌టెక్నాలజీ కళాశాలలో శుక్రవారం "నషా ముక్త్ భారత్ అభియాన్ " కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం జాతీయ సేవాపథకం అధికారి డాక్టర్ నివేదితమాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వల్ల అనేక దుష్పరిణామాలు చోటుచేసుకుంటాయన్నారు. వీటి గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉన్నప్పుడే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదుగుతారన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి అసోసియేట్ డీన్ అరుణ, జాతీయ సేవ పథకము అధికారులు డాక్టర్ జయమ్మ్, నివేదిత, అధ్యాపకులు డాక్టర్ రాజేష్, డాక్టర్ కీర్తి రెడ్డి, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ జాకిర్ బాషా, ఎన్. వి. సుబ్బారెడ్డి మరియు కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

రక్తదాన శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర- పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని వైఎస్సార్ సర్వజన ఆసుపత్రి నందు శుక్రవారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. పులివెందుల మహేష్ పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. శిబిరానికి విచ్చేసిన అభిమానులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు ఈ సందర్భంగా హీరో మహేష్ మాట్లాడుతూ తల సేమియా బారిన పడిన పిల్లల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశానని నా పిలుపుమేరకు అభిమానులు వచ్చి రక్తదానం చేయడం నాకు చాలా ఆనందంగా ఉందన్నారు భవిష్యత్తులో కూడా ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయడానికి తాను ఎప్పుడూ ముందుంటానని అన్నారు ఈ కార్యక్రమంలో లోకల్ రౌడీ డైరెక్టర్ సలీం మాలిక్ ఉగ్రుడు డైరెక్టర్ కెవిఆర్ థాంక్యూ రిమైండర్ డైరెక్టర్ జగట రమేష్ పులివెందుల కు చెందిన ప్రముఖ యూట్యూబర్లు పఠాన్ రాఘవేంద్ర హీరో మహేష్ తమ్ముడు రాజు రక్తదానం శిబిరం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

విశాలాంధ్ర-కడప రూరల్ : మున్సిపల్ వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) అనుబంధం రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా కడప నగర సమితి ఆధ్వర్యంలో కడప నగర మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ కడప నగర ప్రధాన కార్యదర్శి ఉద్దె.మద్దిలేటి. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడప నగర కార్యదర్శి తారక రామారావు. నగర అధ్యక్షులు నరసింహులు మాట్లాడుతూ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి. ఆప్కస్‌లో పనిచేస్తున్న కార్మికులు చనిపోతే మట్టి ఖర్చుల డబ్బులు 25000/- రూపాయలు ఇవ్వాలి.ఆప్కాస్ లో పనిచేస్తున్న కార్మికులకు ఆరోగ్య పరిస్థితి బాగాలేకుంటే ఆ ఉద్యోగం వారి కుటుంబంలో ఒకరికి ఇవ్వాలి. అప్కస్ లో పని చేస్తున్న కార్మికుడు ఉద్యోగం చేస్తూ చనిపోతే ఆ ఉద్యోగం వారి కుటుంబంలో ఒకరికి వేయాలి అడిషనల్ వర్కర్లకు కోవిడ్ వర్కర్లకు పెండింగ్లో ఉన్న వేతనం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వమైన మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు. అనంతరం కడప నగరం మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ రాకేష్ చంద్రన్నకి వినతి పత్రం ఇవ్వడం జరిగిం ది.ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర కమిటీ నాయకులు ఈశ్వరయ్య. జనార్దన్. వెంక టాద్రి.రాజశేఖర్.రాజేష్. రాగమ్మ. రాగమ్మ. రమణమ్మ. సాయమ్మ. లక్ష్మీదేవి గోవిందమ్మ.తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రికి తనిఖీ చేసిన సబ్ కలెక్టర్

విశాలాంధ్ర - రాజంపేట: రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిని సబ్ కలెక్టర్ వైఖోమ్ నైదియా దేవి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పలు వార్డులను, ఈ ఐ కేంద్రాన్ని, డయాలసిస్ సెంటర్ ను పరిశీలించారు. డయాలసిస్ సెంటర్లో డయాసిస్ చేయించుకుంటున్న నూనె వారి పల్లెకు చెందిన సురేష్ మాట్లాడుతూ రాజంపేట డయాలసిస్ సెంటర్లో డాక్టర్లు లేరని ఒక యూరాలజీ డాక్టర్ ఉండాలని సబ్ కలెక్టర్ దృష్టికి తమకు గత మూడు నెలల నుంచి పింఛను రావడంలేద ని చెప్పారు. మా తల్లి పనిచేస్తే నేను ఈ చికిత్స చేయించుకోవాలని పింఛన్ రాకపోవడంతో చాలా కష్టంగా ఉందని సబ్ కలెక్టర్కు విన్నవించారు. స్పందించిన సబ్ కలెక్టర్ డయాలసిస్ లో ఉన్న మేనేజర్ ను పింఛన్ ఎందుకు రాలేదని అడిగారు. గతంలో వీరు తిరుపతి కడపలో డయాసిస్ చేయించుకునే వారిని ఈ వివరాలన్నింటినీ మళ్ళీ కొత్తగా పింఛన్ల కోసం పంపించామని త్వరలోనే వారికి పింఛన్లు మంజూరు అవుతాయని సబ్ కలెక్టర్ కు తెలిపారు.అనంతరం సూపర్డెంట్ గదికి వెళ్లి ఇన్చార్జి వైద్యులు డాక్టర్ అనిల్ తో సమావేశమ య్యారు. ఆసుపత్రిలో రోగులకు ఎలాంటి సేవలు అందిస్తున్నారని సిబ్బంది,వైద్యులు ఎంతమంది ఉన్నారని వివరాలు అడిగి తెలుసుకున్నా రు. ఆసుపత్రి సూపర్టెండెంట్ ఎక్కడికి వెళ్లారని అడగగా ఈరోజు సెలవు పెట్టారని ఇన్చార్జి వైద్యులు డాక్టర్ అనిల్ సబ్ కలెక్టర్కు తెలిపారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ రోగులకు మెరుగైన సేవలను అందించాలని సూచించారు. వీరి వెంట ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

పీలేరు- రాజంపేట బస్సు సర్వీసులు ప్రారంభించిన సుగవాసి

విశాలాంధ్ర - సుండుపల్లి : బస్టాండ్ కూడలిలో నూతన సర్వీసును రాజంపేట తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ సుగవాసి బాల సుబ్రహ్మణ్యం ప్రారంభించా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నిర్వీర్యమైనదని నారా చంద్ర బాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత సుమారు1400 బస్సులు ఏపీఎస్ ఆర్టీసీ పరిధిలోకి వచ్చాయని,సుమారు 400 బస్సులు రోడ్ల మీదికి వచ్చాయన్నారు, గతంలో ఇచ్చిన హామీల న్నింటినీ సక్రమంగా ప్రజలకు అందే విధంగా ముఖ్యమంత్రి చర్యలు చేపడుతున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ ఐ హుస్సేన్,ఎంపీపీ రాజమ్మ,డీలర్ రాజా, జనసేన రామ శ్రీని వాస్, జనసేన రెడ్డి రాణి ,మాజీ ఎంపీటీసీ బాబు,మాజీ మార్కెట్ చైర్మన్ రామ నాయక్, శివకుమార్ నాయుడు, దామోదర్ నాయు డు, వెంకటేశ్వర నాయుడు, చలపతి నాయుడు, ప్రతాప్ రెడ్డి,గంగాధర్, మేకల మహబూబ్ బాషా, తెలుగుదేశం, బిజెపి, జనసేన, నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు, ఆర్టీసీ అధికారులు, పాల్గొన్నారు.

న్యాయం చేయండి

బాధితురాలు ఆరోగ్య మేరీ

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : ఆర్సిఎం పాఠశాలలో ఎయిడెయిడ్ పోస్టులకు అనర్హులకు,పాదర్ల బంధు వులకు ఎంపిక చేస్తూ అన్ని అర్హతలు కలిగి ఉన్న మాకు అన్యాయం చేస్తున్నారని ఆరోగ్య మేరీ అనే వికలాంగురాలైన ఉపాధ్యాయురా లు ఆవేదన వ్యక్తంచేశారు. శుక్రవారం ఈ సందర్భంగా కడప ప్రెస్ క్లబ్ లో ఆమె మీడియా సమా వేశంలో మాట్లాడుతూ నేను ఎంఏ బీఈడీ చదివి ఆర్సిఎం పాఠశాలలో 15 సంవత్సరాలుగా వెయ్యి రూపా యల జీతంతో పనిచేస్తున్నామని కానీ ప్రభుత్వం ఎయిడెయిడ్ పోస్టు లకు దరకాస్తులు కోరడం జరిగిందన్నారు.జాన్ చెట్టర్ పాదర్ కారణం గా ఈసమస్య పుట్టుకొచ్చిందన్నారు ఈరి మరియన్న పాదర్ వారి తమ్ము డికి,విజి బాలరాజు పాదర్ వాళ్ళ మరదలు కు,సంబటూరు సురేష్ వారి తమ్ముళ్లకు పోస్టులకు ఎంపిక చేసి ఆర్సీఎం సంస్థను నమ్ముకొని ఉన్న వారికి అన్యాయం చేస్తున్నారన్నారు.ఈవిషయంలో మంత్రి నారా లోకేష్‌కు పిర్యాదు చేస్తామన్నారు.

ఢిల్లీ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఆర్ట్స్ కళాశాల విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ప్రభుత్వ పురుషుల కళాశాల స్వయం ప్రతిపత్తి కడప విద్యార్థి ఎం. అశోక్ ఢిల్లీ ఎర్రకోటలో జరిగే 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఎంపిక అయ్యాడు. ఈ విద్యార్థి ఈనెల 11న బయలు దేరి న్యూ ఢిల్లీలో జరిగే వేడుకలకు కడప జిల్లా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో హాజరుకానున్నారు. ఈ వేడుకలకు కేంద్ర యువజన సర్వీసులు క్రీడా మంత్రిత్వ శాఖ నుంచి విద్యార్థి ఆహ్వానం అందుకున్నాడు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.రవీంద్ర నాథ్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రమేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి. శివరామకృష్ణ, డాక్టర్ అంకాల నాగరాజు, డాక్టర్ లీల వర్ధిని, ఇతర అధ్యాపకులు విద్యార్థినిని అభినందించారు.

భూకబ్జాలపై విచారణ చేపట్టాలి

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మలమడుగు డీయస్పీ కార్యాలయంలో శుక్రవారం నూతన డిఎస్పి హుస్సేన్ పీరాను ఎస్సీ ,ఎస్టీ, దళిత వేదిక జిల్లా ప్రెసిడెంట్ కో ఆర్డినేటర్ కన్నెలూరు లక్ష్మి మర్యాద పూర్వకంగా కలిశారు. ఏపీ ఎస్సీ ,ఎస్టీ దళిత వేదిక రాష్ట్ర అధ్యక్షులు వంగిపురం రెడ్డన్న ఆదేశాల మేరకు జమ్మలమడుగు డిఎస్పి ను కలిసామన్నారు. ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ దళితులపై జరుగుతున్న అక్రమ దాడులు, దళితుల భూములను అగ్రవర్ణాల వారు కబ్జా చేయడం జరుగుతుందన్నారు. వీటిపై విచారణ చేపట్టి సత్వరం అన్యాయానికి గురైన దళితుల కుటుంబాలకు న్యాయం చేకూర్చే విధంగా కృషి చేయాలని డిఎస్పిని కోరడం జరిగిందన్నారు.

విశాలాంధ్ర అక్షరాక్షరం అభ్యుదయం

విలేకరులు కావలెను

విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో కడప, అన్నమయ్య జిల్లాల్లో
దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను.
ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.

పనిచేయవలసిన మండలాలు :

కడపజిల్లా కడప సిటీ, సి.కె. దిన్నె, వి.ఎన్.పల్లి, చక్రాయపేట, పెద్దముడియం, రాజుపాలెం, చాపాడు, పెండ్లిమర్రి, కలసపాడు , ఖాజీపేట, గోపవరం

అన్నమయ్యజిల్లా రాయచోటి రూరల్, నందలూరు, పెనగలూరు, పుల్లంపేట, ఓబులవారిపల్లె, చిట్వేల్, రైల్వేకోడూరు రూరల్, చిన్నమండ్యం, బి.కొత్తకోట, కలకడ, కె.వి.పల్లి, కలికిరి, పిటియం, వాల్మీకిపురం, తంబళ్లపల్లి, కురబలకోట, మొలకలచెరువు, మదనపల్లి రూరల్, నిమ్మనపల్లి.

గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి

సంప్రదించవలసిన నెంబరు: 9985589444